అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
అనతి కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పాఠకుల హృదయాలలో చెరగని ముద్రవేసుకుంటున్న మీ మా 'అక్షర విజేత' సమగ్ర తెలుగు దిన పత్రిక యందు రెండు తెలుగు రాష్ట్రాలో జిల్లాల వారీగా ఎడిషన్లను ప్రారంభిస్తున్న దిన పత్రిక అక్షర విజేత కి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో ఈ క్రింది జిల్లాల నుంచి జిల్లా బ్యూరో ఇంచార్జీలు, స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గ వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేఖర్లు కావలెను.
హైదరాబాద్, ఆదిలాబాద్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామరెడ్డి, కరీంనగర్, కొమురంభీం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, వనపర్తి, పెద్దపల్లి, వరంగల్ రూరల్ చిత్తూరు, కర్నూల్, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, కడప, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, ప్రకాశం, అనంతపురం, విశాఖపట్టణం
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన తెలుగు భాషపై ప్రావీణ్యం జిల్లాలో టీంను నడిపిన అనుభవం కలిగిన అభ్యర్థులు ఈ క్రింది నెంబర్‌లకు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి: 04 సంచిక: 175 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 02 శుక్రవారం ఆగస్టు 2024 పేజీలు: 14 వెల: రూ. 6/-

# అధ్యక్ష పదవిపై చర్చ



మొన్న జరిగిన ఎన్నికల్లో బీజేపీకి సోలో మెజార్టీ రాకపోవడంతో మోడీ క్రేజ్ తగ్గిందనడానికి అదే నిదర్శనమన్న వాదన ఆర్ఎస్ఎస్ వినిపిస్తుంది. అందులో భాగంగానే మోడీ అమిత్ షాలు ఒకవైపు ఆర్ఎస్ఎస్ ఒకవైపు అన్న చందంగా బీజేపీ పరిస్థితి మారిందంట.ఆర్ఎస్ఎస్ నేతలంతా ఒకవైపు, నాన్ ఆర్ఎస్ఎస్ నేతలంతా మరోవైపు అన్నట్లుగా డిల్లి తరహా వ్యవహారమే రాష్ట్ర బీజేపీలో కనిపిస్తోంది. అందుకు నిదర్శనం పాత నేతలైనా కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు మాత్రమే మంత్రి పదవులు ఇచ్చి, మిగతా పార్లమెంట్ సభ్యులకు మొండి చేయి చూపించడమే అంటున్నారు.

## ముదురుతున్న అధ్యక్ష పీఠం పంచాయితీ
## పార్టీ కార్యాలయం వద్ద కనిపించని అధికార ప్రతినిధులు
## గందరగోళంలో ఢిల్లీ పెద్దలు
## డైలమాలో రాష్ట్ర బీజేపీ పాత నేతలు
## కొత్త నేతకే అధ్యక్ష పదవి ?

ఎడిటర్ అనిల్ కుమార్ ఆగస్టు 1 బీజేపీలో అధ్యక్ష పదవి కాక రేపుతోంది. అధ్యక్షులు ఎవరు ఈటల రాజేందరా..? డీకే ఆరుణా..? రోజుకొక పేరు తెరమీదకు వస్తుండటంతో ఢిల్లీ పెద్దలు ఎవరికి పగ్గాలు అప్పజెపుతారన్నది అంతుపట్టడం లేదు. ఇంతకీ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిపై అంత చర్చ ఎందుకు?.. అధ్యక్ష పదవికి పార్టీలో కొత్తగా చేరిన నేతలు పనికి రారా..? పాత నేతలే ఉండాలనే రూల్ ఉందా..? లేక నరనరాన మత భక్తి నింపుకుంటేనే పదవులుంటాయా..? అందుకు బండి సంజయ్, కిషన్ రెడ్డిలే నిదర్శనమా..?రాష్ట్ర బీజేపీలో అధ్యక్ష పీఠం పంచాయితీ మరింత ముదురుతోంది. పార్టీ రాష్ట్ర కార్యాలయం దాటి ఢిల్లీ వినువీధుల్లో అధిష్టాన పెద్దలతో కుస్తీ

మిగతా 2లో

# దశాబ్దాల పోరాటానికి దక్కిన ఫలితం

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు పచ్చ జెండా
## కీలక తీర్పు వెలువరించిన ధర్మాసనం



దశాబ్దాల పోరాటానికి ఫలితం దక్కింది. ఎట్టకేలకు ఎస్సీ వర్గాల డిమాండ్ ఆచరణ రూపంలోకి వచ్చేందుకు ఇక అడుగులు పడనున్నాయి.ఎస్సీ, ఎస్టీల్లో ఉప వర్గీకరణ సాధ్యమేనా అన్న అంశంపై విచారణ జరిపిన ధర్మాసనం.. కీలక తీర్పు వెలువరించింది. వర్గీకరణ సమర్థ నీయం అని పేర్కొంది.

2

# మాదిగలకు న్యాయం చేస్తాం

## సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం
## వర్గీకరణకు అందరూ సంపూర్ణంగా సహకరించాలి
## సిఎం రేవంత్ రెడ్డి

2



# సీఎం వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నిరసన..

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్ట్..



అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళా ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ అసెంబ్లీ ఆవరణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన వ్యక్తం చేశారు. సీఎం ఛాంబర్ ఎదుట ధర్నా చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్టు చేశారు.

2

# అంతులేని అవినీతి !

## హెచ్‌సీఏలో టాలెంట్‌తో పని లేదు... డబ్బు ఇస్తే ఏ టోర్నీలోనైన ఆడొచ్చు
## ప్రతిదానికి ఒక రేటు.. నైపుణ్యం గల క్రీడాకారులకు అన్యాయం

హైదరాబాద్, ఆగస్టు 1,
దేశానికి గతంలో అద్భుతమైన క్రికెటర్లను అందించిన హైదరాబాద్..ఇప్పుడు అవినీతి, అక్రమాలకు అడ్డాగా మారిపోయింది. పరుగులు చేయకపోయినా ఫర్వాలేదు..వికెట్లు తీయకపోయినా నష్టం లేదు, లాబీతో పరిచయాలుండి వాళ్లు అడిగినంత డబ్బిస్తే చాలు ఏ టోర్నీలోనైనా ఆడేయవచ్చు. ప్రతి దానికీ ఓ రేటు ఫిక్స్‌చేసి అమ్మేసుకుంటున్నారనే టాక్ రీసౌండ్ వస్తోంది. ఎవరు ఎక్కువ డబ్బులు ముట్టచెబితే వాళ్లకే అవకాశాలు దక్కుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు ఇదే వ్యవహారంపై దృష్టి సారించిన ఏసీబీ అధికారులు..అవినీతి తీగ లాగే పని ప్రారంభించారు. 2022లో నమోదైన కేసుపై..హెచ్‌సీఏ కార్యాలయంలో తాజాగా సోదాలు నిర్వహించారు.2022లో తన క్లబ్ నుండి ఆడించేందుకు ప్లేయర్ నుండి డబ్బులు డిమాండ్ చేశారు..కాంటినెంటల్ క్రికెట్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ పట్టాభి శ్రీనివాస్. అండర్-19 లో ఆడించేందుకు ఓ ప్లేయర్ తండ్రి నుండి..9 లక్షలు లంచం తీసుకున్నారు. అయితే ఇంత మొత్తంలో డబ్బు చెల్లించినా కూడా..తన కుమారుడిని తుది జట్టులో ఆడించకపోవడంతో బాధితుడు తండ్రి..ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో అప్పట్లోనే కేసు నమోదు చేసిన ఏసీబీ



అధికారులు.. ఆరోపణలు ఎదుర్కొంటున్న పట్టాభి శ్రీనివాస్ నివాసంలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో కీలక పత్రాలతో పాటు నగదు కూడా స్వాధీనం చేసుకున్నారు. హెచ్‌సీఏలో నాటి పరిస్థితుల కారణంగా ఈ కేసు ముందుకు సాగలేదు. అయితే గత ఏడాది అధ్యక్ష పదవిలోకి వచ్చిన జగన్ మోహన్ రావ్ నేతృత్వంలో..ఆఫీస్ బ్యారర్స్ అంతా ఒకే మాటపై ఉన్నారు. దీంతో అవినీతి కేసుకు సంబంధించిన ఆధారాలు సేకరించే పనిలో పడ్డారు..ఏసీబీ అధికారులు. ఈ నేపథ్యంలో హెచ్‌సీఏ కార్యాలయానికి వెళ్లిన ఏసీబీ అధికారులకు..అవసరమైన సమాచారం అందించారు సభ్యులు.ఊఅంలో ఆట తక్కువ-అవినీతి

మిగతా 2లో

# 5 నుంచి స్వచ్ఛదనం-పచ్చదనం

## ఐదు రోజులు రోజుకో ప్రత్యేకత ఉండేలా ప్రణాళిక
## ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యేక కార్యక్రమాలు
## ఏర్పాట్లకు కలెక్టర్లకు సీఎస్ ఆదేశాలు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించాలని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. ఈ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు సీఎస్ ఆదేశాలు జారీ చేశారు.

2

# నేడు అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటించబోతున్నాం

## త్వరలో అర్హులకు రేషన్ కార్డులు
## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాది నిర్దిష్టమైన కాల వ్యవధిలో ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు జాబ్ క్యాలెండర్‌ను కేబినేట్ ఆమోదించింది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

2

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## అంతులేని అవినీతి !

ఎక్కువన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతిభకు పాతరేసి నోట్ల కట్టలకు హెచ్‌సీఏ జట్టులోని స్థానాలను అమ్ముకుంటున్న కొందరు చీడ పురుగుల వల్ల..నైపుణ్యాలు గల పేద క్రీడాకారులకు అన్యాయం జరుగుతోంది. డివిజన్ లీగ్‌ల్లో సెంచరీల మోత మోగించినా..పదుల సంఖ్యలో వికెట్లు పడగొట్టినా, సెలెక్షన్స్ దగ్గరికొచ్చే సరికి బేరసారాలు చేస్తున్నారని పలువురు వర్ధమాన క్రికెటర్లు వాపోతున్నారు. ఈ ఆరోపణలపై ఏసీబీ అధికారులు తీగ లాగితే..అవినీతి డొంక కదిలే అవకాశం ఉంది. మరి ప్రభుత్వం ఏం చేయబోతోంది? ఒకప్పుడు దేశానికే నాయకత్వం వహించిన టాప్ క్రికెటర్లను అందించిన హెచ్‌సీఏ మళ్లీ గాడిలో పెడుతుందా? చూడాలి.

## దశాబ్దాల పోరాటానికి దక్కిన ఫలితం

హైదరాబాద్: దశాబ్దాల పోరాటానికి ఫలితం దక్కింది. ఎట్టకేలకు ఎస్సీ వర్గాల డిమాండ్ ఆచరణ రూపంలోకి వచ్చేందుకు ఇక అడుగులు పడనున్నాయి.ఎస్సీ, ఎస్టీల్లో ఉప వర్గీకరణ సాధ్యమేనా అన్న అంశంపై విచారణ జరిపిన ధర్మా సనం.. కీలక తీర్పు వెలువ రించింది. వర్గీకరణ సమర్థ నీయం అని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా వర్గీకరణపై అధికారం కల్పిస్తూ ఆదేశాలిచ్చింది. ఎస్సీ వర్గీకరణపై మూడు దశాబ్దాలుగా పోరాటం కొనసాగుతోంది.2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీల్లో ఉప వర్గీకరణ కోసం బిల్లు ప్రవేశపెట్టారు ఆనాటి సీఎం చంద్రబాబు. ఈ విషయంపై సుప్రీం కోర్టులో 2004లో వర్గీకరణపై రాష్ట్రాలకు అధికారం లేదంటూ అప్పటి జస్టిస్ చిన్నయ్య తీర్పు వెలువరించారు.ఆ తర్వాత 2010లో పంజాబ్ ప్రభుత్వం వాల్మీకీలు, మఝాబీ సిక్కులకు 50 శాతం రిజర్వేషన్ కల్పిం చింది. అయితే దీనిని కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో.. పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది.పంజాబ్ వేసిన పిటిషన్‌ను విచారించిన ఐదుగురు సభ్యుల ధర్మాసనం.. జస్టిస్ చిన్నయ్య ధర్మాసనం తీర్పును తప్పుబట్టింది. ఆ తీర్పును పున:సమీక్షిం చాలని ఏడుగురు సభ్యుల ధర్మాసనానికి బదిలీ చేసింది.దీంతో పాటు దాఖలైన 23 పిటిషన్లను విచారించిన జస్టిస్ చంద్రచూడ్ ధర్మాసనం. గురువారం కీలక తీర్పు వెలువరించింది. ఏడుగురు సభ్యులు ఉన్న ధర్మాసనంలో ఆరుగురు వర్గీకరణను సమర్థించగా.. జస్టిస్ బేలా త్రివేది వ్యతిరేకించారు.

## సీఎం వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నిరసన..



హైదరాబాద్: అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళా ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ అసెంబ్లీ ఆవరణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన వ్యక్తం చేశారు. సీఎం ఛాంబర్ ఎదుట ధర్నా చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్టు చేశారు. మహిళలను అవమానపరిచన సీఎం రేవంత్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. నల్ల బ్యాడ్జీలతో అసెంబ్లీలో వెల్‌లో బైఠాయించగా.. మర్షల్ వారిని అసెంబ్లీ వెలుపలకు తీసుకువచ్చారు. అనంతరం పోలీసులు వాహనంలో అసెంబ్లీ నుంచి తరలించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, పద్మారావు గౌడ్‌తో పాటు ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అనిల్ జాదవ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు పలువురి సభ్యులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. శాసనసభలో విపక్షం గొంతునొక్కారన్నారు. ఎన్నిసార్లు కోరినా స్పీకర్ మైక్ ఇవ్వడం లేదని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఇన్ని ఆంక్షలు లేవని, తెలంగాణ ఉద్యమంలో లేని ఆంక్షలు శాసనసభలో చూడడం దురదృష్టకరమన్నారు. ఇవాళ ప్రజాస్వామ్యం ఖూనీ అయిపోయిందన్నారు. ముమ్మాటికి ఈ ముఖ్యమంత్రి తెలంగాణ ఆడబిడ్డలకు క్షమాపణలు చెప్పాల్సిందేనని.. అప్పటి వరకు విడిచిపెట్టేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం డౌన్ డౌన్ అంటూ కేటీఆర్ నినదించారు. మరోవైపు శాసనసభలో మూడుగంటలుగా నిల్చొని ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, కోవ లక్ష్మి, సునీతా లక్ష్మారెడ్డి నిరసన తెలిపారు. సీఎం క్షమాపణలు చెప్పే వరకు నిరసన కొనసాగిస్తామని బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## అధ్యక్ష పదవిపై చర్చ

పడుతోంది. అధ్యక్ష రేసులో నిన్నటి దాకా కొత్త పాత నేతల పేర్లు వినిపించాయి. నేడు అది వార్ వన్ సైడ్ అన్నట్టు కొత్త నేతల పేర్లే ఫోకస్ అవుతున్నాయి. అధ్యక్షపగ్గాలు చేపట్టడానికి మాకేం తక్కువ అన్నట్టు మొన్నటి దాకా అందరు పోటీ పడి ఎవరికి వారు పైరవీలు చేసుకోవడంలో బిజీబిజీగా ఉండిపోయారు. కానీ పాత కొత్త నేతల పంచాయితీ రాష్ట్ర బీజేపీలోనే కాదు ? ఢిల్లీ పెదలకు కూడా గందరగోళంగా తయారైన నేపథ్యంలో పాత బీజేపీ నేతలంతా డైలామాలో పడినట్లు తెలుస్తోంది.

జాతీయ స్థాయిలో మోడీ, అమిత్ షా వర్సెస్ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, నితిన్ గడ్కారీల మధ్య బీజేపీలో గ్రూప్ వార్ నడుస్తోంది. మోడీ, అమిత్ షాలు ఆర్ఎస్ఎస్‌కు పార్టీలో ప్రాధాన్యత తగ్గించాలని చూస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే మోడీ క్రేజీ తగ్గుతున్న నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ అప్రమత్తం అవుతోందంటున్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో బీజేపీకి సోలో మెజార్టీ రాకపోవడంతో మోడీ క్రేజ్ తగ్గిందనడానికి అదే నిదర్శనమన్న వాదన ఆర్ఎస్ఎస్ వినిపిస్తుంది. అందులో భాగంగానే మోడీ అమిత్ షాలు ఒకవైపు ఆర్ఎస్ఎస్ ఒకవైపు అన్న చందంగా బీజేపీ పరిస్థితి మారిందంట.ఆర్ఎస్ఎస్ నేతలంతా ఒకవైపు, నాన్ ఆర్ఎస్ఎస్ నేతలంతా మరోవైపు అన్నట్టుగా డిల్లి తరహా వ్యవహారమే రాష్ట్ర బీజేపీలో కనిపిస్తోంది. అందుకు నిదర్శనం పాత నేతలైనా కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు మాత్రమే మంత్రి పదవులు ఇచ్చి, మిగతా పార్లమెంట్ సభ్యులకు మొండి చేయి చూపించడమే అంటున్నారు. అది మిగితా సభ్యులకు తెలిసినా అవకాశం వచ్చే వరకు బీజేపీని అంటిపెట్టుకుని ఉండాలని భావిస్తున్నారంట. కొత్తగా పార్టీలో చేరి ఎంపీలైన నేతలు తమకు పార్టీ పరంగా అవకాశం రాకపోతే కచ్చితంగా తమ భవిషత్ చూసుకునే పరిస్థితి కనిపిస్తుందంటున్నారు.ఇక మరోవైపు కొత్త నేతలకే రాష్ట్ర అధ్యక్ష పదవని తేలడంతో ఆ పంచాయితి కొత్త నేతల మధ్య కాక రేపుతోంది. ఈ అధ్యక్ష పంచాయితిని చూడలేక సీనియర్ నేతలెవరు పార్టీ కార్యాలయ మెట్లు ఎక్కడానికి ఇష్టపడటం లేదంట. ప్రధానంగా అధ్యక్ష రేసులో ఈటల రాజేందర్, డీకే ఆరుణ పేరు బలంగా వినిపిస్తుండటంతో అధ్యక్ష పదవి కోసం అశ పడ్డ మిగిలిన నేతలంతా అసంతృప్తితో ఉన్నట్టుగా తెలుస్తోంది. ఆ క్రమంలో అధికార ప్రతినిధులెవరు కూడా బీజేపీ పార్టీ ఆఫీస్ ధరి దాపుల్లో కనిపించడం లేదు.అధ్యక్ష పదవి ఎవరికి అన్నది అటుంచుతే కొత్త పాత నేతల పంచాయితీని తట్టుకోలేకే గతంలో కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, మజితేందర్ రెడ్డి, ఎన్నెం శ్రీనివాస్ రెడ్డి, విజయశాంతి, వివేక్ వెంకటస్వామి, ఏనుగు రవీందర్ రెడ్డి, మధుసుదన చారీలతో పాటు చాల మంది పార్టీకి దూరమయ్యారు. గతంలో వారి విషయంలో పాత నేతలంతా గుర్రుగా వుండి, టార్గెట్ చేసి పార్టీ నుంచి వెళ్లేలా చేశారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు కూడా అదే తంతూ కొనసాగుతోంది. ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలను పార్టీ పాత నేతలు టార్గెట్ చేస్తుండటంతో ఆ పార్టీలో ఎవరు ఉండటానికి ఇష్ట పడటం లేదు.ప్రస్తుతం అధ్యక్ష పదవి గనక కొత్త నేతలకు ఇస్తే సహించేది లేదని, సంఘ్ పరివారులు తేల్చిచెప్తున్నారు. అయితే తమ నేతలకే అధ్యక్ష పీఠం దక్కుతుందని ఈటల, డీకే వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. దాంతో ఆ పంచాయతీ పార్టీ శ్రేణులకే అంతుపట్టకుండా తయారైంది. మొత్తమ్మీద అధ్యక్ష పదవి కొత్త నేతకా లేక మత భక్తి నింపుకున్న పాత నేతకా అనేది చర్చనీయంశంగా మారింది.

## మాదిగలకు న్యాయం చేస్తాం

హైదరాబాద్: ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ, మాదిగ ఉపకులాల యువకులు 27 ఏళ్లుగా పోరాటం చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో గురువారం శాసనసభ లో సిఎం కీలక ప్రకటన చేశారు. ఇప్పుడు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలోనూ వర్గీకరణను అమలు చేసేందుకు అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి మాదిగ సోదరులకు న్యాయం చేస్తామని చెప్పారు. అందరికంటే ముందు భాగాన నిలబడి ఎబిసిడి వర్గీకరణ చేసే బాధ్యతను తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుందని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణకు అందరూ సంపూర్ణంగా సహకరించాల్సిందిగా ప్రభుత్వం తరఫున విజ్ఞప్తి చేశారు. వర్గీకరణ కోసం గతంలో ఇదే శాసనసభలో వాయిదా తీర్మానం ఇచ్చామని, అప్పుడు తనతో పాటు సంపత్‌కుమార్‌ను సభ నుంచి బహిష్కరించారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఎబిసిడి వర్గీకరణ అంశంపై ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తామని చెప్పిందని, అలా తీసుకెళ్లకుండా మాదిగ సోదరులను మోసం చేశారని ఆరోపించారు.2023, డిసెంబర్ 3న ప్రజాప్రభుత్వం బాధ్యత తీసుకున్న తర్వాత డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సూచన మేరకు మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో శాసనసభ్య లు, అడ్వొకేట్ జనరల్ (ఎజి)ని ఢిల్లీకి పంపించామని, న్యాయకోవిదులతో చ ర్చించి వర్గీకరణపై సుప్రీంకోర్టులో బలమైన వాదనను కాంగ్రెస్ ప్రభుత్వం వినిపించిందని తెలిపారు. ఈ క్రమంలోనే ఉపవర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చిన సర్వోన్నత న్యాయస్థానానికి సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎస్‌సి వర్గీకరణకు అనుకూలంగా తీర్పునివ్వడాన్ని స్వాగతిస్తున్నట్లు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సిం హ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవడంతోనే న్యాయం ధర్మం గెలిచిందని చెప్పారు. రాజ్యాంగ ఫలాలు అందరికి అందాలనే తమ కల సాకారం అయిందని ఎంఎల్‌ఎ కడియం శ్రీహరి అన్నారు.

## 5 నుంచి స్వచ్ఛదనం - పచ్చదనం..

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించాలని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. ఈ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్న మౌళిక సమస్యలను పరిష్కరించాలన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణ పై గురువారం అన్ని జిల్లా కలెక్టర్లతో సీఎస్ సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. స్వచ్ఛదనం %-% పచ్చదనం కార్యక్రమం ద్వారా ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయడమే కాకుండా అవి మనుగడ సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ ఫారెస్ట్ పార్కులతో పాటు ఇతర వనాల నిర్వహణ సరిగా ఉండేలా చూడాలన్నారు. గతంలో నాటిన మొక్కలలో ఏవైనా ఎండిపోయి ఉంటే వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటాలన్నారు. దోమల నివారణ, అంటువ్యాధులు అరికట్టే చర్యలు, ఇంకుడు గుంతల నిర్వహణ, కొత్త ఇంకుడు గుంతల ఏర్పాట్లపై అధికారులు శ్రద్ధ వహించాలన్నారు. ఇంకుడు గుంతల అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

ఐదు రోజులు నిర్వహించే ఈ కార్యక్రమంలో రోజుకో ప్రత్యేకత ఉండేలా ప్రణాళిక రూపొందించి వాటి వివరాలను ఇప్పటికే కలెక్టర్లకు పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ నెల 5న ప్రజల భాగస్వామ్యంతో ర్యాలీలు నిర్వహించడం, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించడం వంటి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అధికారులు ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం మంచి అవకాశమని మన రాష్ట్రంలో చాలా మంది కలెక్టర్లు యువకులే ఉన్నారని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సీఎస్ సూచించారు.ప్రతి గ్రామంలో చురుకుగా ఉన్న యువజనల సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, రాజకీయ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ ఎలుసింగ్ మేరు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, మున్సిపల్ శాఖ కమిషనర్ వీపీ గౌతమ్ ఇతర అధికారులు పాల్గొన్నారు

# నేడు అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటించబోతున్నాం :

హైదరాబాద్ : రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాది నిర్దిష్టమైన కాల వ్యవధిలో ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు జాబ్ క్యాలెండర్‌ను కేబినేట్ ఆమోదించింది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ నెల 2వ తేదీన అసెంబ్లీ వేదికగా జాబ్ క్యాలెండర్ ప్రకటించబోతున్నట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. అసెంబ్లీ కమిటీ హాల్‌లో మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.

కేరళలో వయనాడ్‌లో భారీ వర్షాలతో పాటు కొండచరియలు విరిగిపడి చాలా మంది చనిపోయారు. కేరళలో జరిగిన విషాదంపై తెలంగాణ కేబినేట్ సంతాప తీర్మానం ఆమోదించింది. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేసింది. ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయక చర్యలను అందించేందుకు ముందుకు వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. రేషన్ కార్డుల జారీతో పాటు రాష్ట్ర ప్రజలందరి హెల్త్ ప్రొఫైల్‌తో హెల్త్ కార్డులను జారీ చేయాలని కేబినేట్ చర్చించింది. దీనికి సంబంధించిన విధి విధానాలను ఖరారు చేసేందుకు రెవెన్యూ శాఖ మంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి, సివిల్ సప్లయిస్ మంత్రితో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. త్వరలోనే అర్హులైన పేదలందరికి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని మంత్రి ప్రకటించారు.

అక్షర విజేత

# కేటీఆర్ సబితా ఇంద్ర రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి**

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ చౌరస్తాలో మీర్పేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్, సబితమ్మ దిష్టిబొమ్మను తగలబెటిన . రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు %డ% తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసి, కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీనికీ అన్యాయం చేసిన సబితమ్మ కాంగ్రెస్ శ్రేణులు ఏమి అనకపోయినా కూడా,గుమ్మడి కాయ దొంగ ఎవరు అనగానే భుజాలు తడిమి చుసుకున్న సబితమ్మ ను వెనకేసుకొచ్చిన కేటీఆర్, ముఖ్యమంత్రి, ని ఏక వచనంతో సంభోదించిన కేటీఆర్, అసెంబ్లీ పద్ధతులు అన్ని తెలిసి కూడా, ఈరోజు వారు ప్రవర్తించిన తీరు ఈరోజు ప్రజాస్వామ్యంలో మన అసెంబ్లీ సాక్షి గా కించపరచడమే కాకుండా ఆనాడు భట్టివిక్రమార్కు, సిఎల్పీ ఫ్లోర్ గా ఉన్న సమయాన సబితమ్మ, పార్టీ మారి నందున, భట్టి విక్రమార్కు,కి దక్కాల్సిన లీడర్ ఆఫ్ అపోజిషన్ పోస్టును కేసీఆర్ తో కలిసి పోగొట్టినది కాక ఈరోజు అసెంబ్లీ ఆవరణలో మోసలి కన్నీరు కారుస్తూ తనకు అన్యాయం జరిగిందంటూ,కేటీఆర్ ఆడపిల్లకి అన్యాయం జరిగిందంటూ గగోలు పెడుతున్న ఈ తరుణంలో ఇటువంటి నీచపు రాజకీయాలను ఖండిస్తూ కేటీ ఆర్,సబితమ్మ దిష్టిబొమ్మను తగలబెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా బాల్ రెడ్డి, కార్పొరేటర్ సిద్దిల మౌనిక శ్రీశైలం, కార్పొరేటర్ బైగల బాలమణి, ఎక్స్ సర్పంచ్ పాండు గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ సిద్దేశ్వర చారి, కార్పొరేటర్ పద్మ భాస్కర్ రెడ్డి, మీర్పేట్ మహిళా అధ్యక్షురాలు పద్మ, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ పద్మా రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ కీసర యాదిరెడ్డి, మహేశ్వరం కాంగ్రెస్ యూత్ జనరల్ సెక్రెటరీ ఆలా శ్రీనివాసరెడ్డి, ఫోర్త్ వార్డ్ కంటెస్టెంట్ కార్పొరేటర్ పైల శేఖర్ రెడ్డి, 38 వార్డ్ ఇంచార్జ్ సైదులు యాదవ్, సొంటి వెంకటేష్, పారశురాం,రవీందర్ చారి,సురేష్ సుభాష్ రెడ్డి, విజయవర్ధన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకంపైన అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం

**అక్షర విజేత సిద్దిపేట**ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం కి సంభందించిన ఆయా విభాగాల్లో వెరిఫికేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకంపైన అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.జిల్లా లో మొత్తం అప్లికేషన్లు 5479 వచ్చాయని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ గణేష్ రాం కలెక్టర్ కి తెలిపారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో పిఎం-విశ్వకర్మ పథక అప్లికేషన్లు పిల్డు వెరిఫికేషన్ ప్రక్రియ గ్రామపంచాయతీ స్థాయిలో డిపిఓ దేవకిదేవి, మున్సిపల్ స్థాయిలలో పిడి-మెప్మా హన్మంత్ రెడ్డి పూర్తి చేసెలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫీల్డ్ వెరిఫికేషన్ లో ఇంటింటికీ తిరిగి అన్ని వివరాలు సేకరించాలి. ఫీల్డ్ వెరిఫికేషన్ అయ్యాక ఆయా స్టేజీలలో ఉన్న అప్లికేషన్లు మరియు జిల్లా స్థాయిలో సైతం వేగంగా పూర్తి చెయ్యాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి (ఇంచార్జి) జగత్ కుమార్ రెడ్డి, డిఆర్డిఎ పిడి జయదేవ్ ఆర్యా, ఈడిఎం ఆనంద్, డిస్ట్రిక్ట్ కామన్ సర్వీస్ సెంటర్ మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలంటే సీఎంకు గౌరవం లేదు

**- మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**

**- మహిళా ప్రజాప్రతినిధులపై నోరు పారేసుకోవడం పట్ల నిరసన**

**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహిళలంటే గౌరవం లేదని అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలపై రేవంత్ రెడ్డి నోరు పారేసుకోవడం సహించరానిదని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం ఎల్ఐసి కార్యాలయం దగ్గర బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డికి మహిళలు అంటే గౌరవం లేదని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే ప్రజాక్షేత్రంలో తగినమూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తెలంగాణ ఆడబిడ్డల పట్ల ఏ మాత్రం గౌరవం లేదని అధికారం అహంకారంతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని అన్నారు. మహిళలకు పెద్ద పీట వేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో సముచిత స్థానం కల్పిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు అసెంబ్లీలో ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. సీఎం వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.





తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక స్థానం గౌరవం ఉందని కనీసం సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతామని ముంచుతారంటూ జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా తనస్థాయి మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను అందరూ ఖండించాలన్నారు. మహిళలకు బీఆర్ఎస్ సముచిత స్థానం గౌరవం కల్పించిందని తమ పార్టీ మహిళా శాసనసభ్యులపై అకారణంగా ముఖ్యమంత్రి నోరు పారేసుకున్నారన్నారు. ఈ అవమానం కేవలం సబితకు సునితకు జరిగింది కాదని తెలంగాణ ఆడబిడ్డలందకీ జరిగిన అవమానమన్నారు. మహిళలపై ఏమాత్రం గౌరవం ఉంటే సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్ చుంచుపల్లి ఎంపీపీ బాదవశాంతి ఎంపీటీసీ సంఘం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ కౌన్సిలర్స్ వేముల ప్రసాద్ అంబుల వేణు కో ఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య బిఆర్ఎస్ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా ఎండి ఖాజా భక్ష్ షమ్మీ మైనుద్దీన్ షరీఫ్ జక్కుల సుందర్ పూర్ణ వినోద్ తోగూర రాజశేఖర్ మాధవిలత లలితమ్మ స్రవంతి రాణి అపర్ణ కరాటే శీను తాండ్ర శీను అరుణ్ అశోక్ దూడల కిరణ్, ఇక్బాల్ పాల్వంచ పట్టణ అధ్యక్షురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో సాఫీగా రుణమాఫీలు

**అక్షర విజేత గజ్వేల్ (మర్కుక్ )**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రుణమాఫీ ప్రక్రియ సాఫీగా జరుగుతున్నట్లు ఏపీజీవీబీ ఎర్రవల్లి బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. రెండో విడత రుణమాఫీ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో మర్కుక్ మండలం ఎర్రవల్లి



గ్రామానికి చెందిన పలు రైతులు తమ రుణమాఫీ వివరాలు తెలుసుకోవడంతో పాటు కొత్త రుణాలను తీసుకోవడానికి పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఇక్కడితో మొదటి విడత రుణమాఫీలో భాగంగా తమ బ్యాంకు నుండి 519 మంది రైతులకు రెండవ విడత నుండి ఈరోజు వరకు 51 మంది రైతులకు రుణమాఫీ చేసామని మొత్తం రైతులు 570 మంది రైతులకు రుణ మాఫీ అవుతున్నట్లు తెలిపారు. ప్రతి రోజుకు 30 నుండి 40 మంది రైతులకు రుణమాఫీ చేస్తున్నట్లు తెలిపారు.

# గౌరారం ఎస్ఐ ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ

**అక్షర విజేత సిద్దిపేట** జె. శివకుమార్, గౌరారం ఎస్ఐ, పోలీస్ డిపార్ట్మెంట్ సీసీఏ రూల్స్ అతిక్రమించి క్రమశిక్షణ రహితంగా ప్రవర్తిస్తూ అవినీతికి పాల్పడినాడని ఆరోపణలు రాగా విచారణ జరిపిన తదనంతరం ఐజిపి. మల్టీ జోన్ 1, రాజన్న జోన్ ఇంచార్జ్ యస్. చంద్రశేఖర్ రెడ్డి, ఐపీఎస్., ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గురువారం రోజు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఉత్తర్వులు జారీ చేసినారని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపిఎస్. ఒక ప్రకటనలో తెలిపారు.పోలీస్ డిపార్ట్మెంట్లో క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. క్రమశిక్షణ రహితంగా విధులు నిర్వహించే అధికారులను, సిబ్బందిని ఉపేక్షించేది లేదని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# ఉర్సు ఉత్సవాలు జరిగే ప్రదేశాన్ని సందర్శించిన అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి.

**అక్షర విజేత సిద్దిపేట**గురువారం రోజు రాత్రి నుండి 2 వ తేదీ సాయంత్రం వరకు జరుగు బందారం దర్గా ఉర్సు ఉత్సవం సందర్భంగా అడిషనల్ డీసీపీ ఎస్ మల్లారెడ్డి దర్గా చుట్టుపక్కల ప్రాంతాలు, పార్కింగ్ ప్రదేశాలను సందర్శించారు.వాహనాలను రోడ్డుకు అడ్డదిడ్డంగా కాకుండా పార్కింగ్ ప్రదేశాలలో పార్కు చేయించాలని సూచించారు. దర్గాకు వచ్చిపోయే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బందోబస్తు నిర్వహించే సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి అధికారులకు సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో త్రీటౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, అక్కన్నపేట ఎస్ఐ విజయ్ భాస్కర్, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అడిషనల్ డిస్ట్రిక్ట్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ గా డా.ధనారాజ్



అక్షర విజేత సిద్దిపేటసిద్దిపేట జిల్లా అడిషనల్ డిస్టిక్ట్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ గా సిద్దిపేట జిల్లాకు సాధారణ బదిలీలో భాగంగా డా.ధనారాజ్ నియమితులయ్యారు. ఈయన గురువారం కలెక్టర్ ఎం. మను చౌదరినీ కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి జాయినింగ్ రిపోర్ట్ అందజేసి పుష్పగుచ్చాన్ని ఇచ్చారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

– గజ్వేల్ సిఐ సైదా



అక్షర విజేత గజ్వేల్:పర్యావరణ పరిరక్షణకు చెట్లు దోహదపడతాయని సిఐ సైదా అన్నారు.గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో సిబ్బంది తో కలిసి మొక్కలు నాటిన సిఐ సైదా, ఈ సందర్భంగా సిఐ సైదా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వన మహోత్సవంలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగిందని అన్నారు.పర్యావరణ పరిరక్షణకు చెట్లు దోహద పడతాయి అని అన్నారు.నేడు నాటిన మొక్కలే రేపటి వృక్షాలుగా మారి సమాజానికి మేలు కలిగే విధంగా చేస్తాయని, చెట్లు అమ్మ వంటివి అని చెట్లను ప్రతి ఒక్కరు పరిరక్షించాలని, అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు శంకర్, యాదగిరి రెడ్డి, ఏఎస్ఐ పాండరి, పీసీ స్వామి గౌడ్, అమర్, భవాని ,స్వాతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## గౌరారం ఎస్ఐ ని సస్పెండ్ చేసిన ఉన్నతాధికారులు

అక్షర విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా, వర్గల్ మండలం, గౌరారం ఎస్ఐ, జె. శివకుమార్ పోలీస్ డిపార్ట్మెంట్ సీసీఏ రూల్స్ అతిక్రమించి క్రమశిక్షణ రహితంగా ప్రవర్తిస్తూ అవినీతికి పాల్పడినాడని ఆరోపణలు రాగా విచారణ జరిపిన తదనంతరం ఐజిపి. మల్టీ జోన్ 1, రాజన్న జోన్ %×××% ఇంచార్జ్ యస్. చంద్రశేఖర్ రెడ్డి, ఐపీఎస్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఈరోజు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఉత్తర్వులు జారీ చేసినారని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపిఎస్, ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ డిపార్ట్మెంట్లో క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. క్రమశిక్షణ రహితంగా విధులు నిర్వహించే అధికారులను, సిబ్బందిని ఉపేక్షించేది లేదని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

## హమాస్ మిలిటరీ చీఫ్ మహ్మద్ దీఫ్ హతం: ఇజ్రాయెల్ సైన్యం

న్యూ ఢిల్లీ ఆగస్టు 1;ఖాన్ యూనిస్‌లోని దక్షిణ గాజా ప్రాంతంలో గత నెలలో జరిగిన దాడిలో హమాస్ మిలిటరీ చీఫ్ మహ్మద్ దీఫ్ హతమైనట్లు ఇజ్రాయెల్ సైన్యం గురువారం ప్రకటించింది. టెహ్రాన్‌లో మిలిటెంట్ గ్రూపు రాజకీయ నాయకుడు ఇస్మాయిల్ హనియెహ్ హత్యకు గురైన ఒక రోజు తర్వాత ఈ ప్రకటన వెలువడింది.

# ఆగస్టు 15 తేదీన అన్న క్యాంటీన్ ప్రారంభం.....

శాసనసభ్యురాలు దివ్య.

అక్షర విజేత కోటనందూరు. ప్రజలతో మమేకమై ప్రభుత్వ కార్యక్రమాలు పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తామని తుని నియోజకవర్గ శాసనసభ్యురాలు యనమల దివ్య అన్నారు.ఇందులో భాగంగా రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండవ దఫా ఇస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను నియోజకవర్గంలో తుని నుంచి యనమల దివ్య పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రావు అమ్మాజీ పేటలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే దివ్య దైవ దర్శనం చేసుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, యువ నేత యనమల రాజేష్, మాజీ చైర్మెన్లు ఇనుగంటి సత్యనారాయణ, కుసుమంచి శోభారాణి సత్యనారాయణలతో కలిసి యనమల దివ్య ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు నెలకి 4వేల రూపాయలు పెన్షన్లు అందిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని జనరంజక పథకాలను అమలు చేస్తామన్నారు. ఆగస్టు 15న అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్ఎల్ రాజు, మోతుకూరు వెంకటేష్, చింతంనీడి అబ్బాయి,మళ్ల గణేష్, కుక్కడపు బాలాజీ, నార్ల రత్నాజీ, దంతులూరి శ్రీనివాసరాజు,పరవాడ తాతబాబు, సాపిరెడ్డి రాంబాబు, మేకా రామ్మూర్తి, సూరిశెట్టి కృష్ణ,తోపాటు కూటమి నాయకులు సిహెచ్ నారాయణ చార్యులు, అనంత శేషగిరి, అల్లు రాజు, ఏనుగుల నారాయణరావు, లంక సునీల్, అల్లు సత్య, జల్లు వాసు, రామకృష్ణంరాజు, బోడపాటి శ్రీను, పాల్గొన్నారు.



## నాణ్యతా ప్రమాణాల ప్రకారం మిల్లర్లు సీఎంఆర్ డెలివరీ చేయాలి

అక్షర విజేత సిద్దిపేటగురువారం రోజు అదనపు కలెక్టర్ రెవెన్యూ పి. శ్రీనివాస్ రెడ్డి చిన్నకోడూర్ మండలం లోని విట్టలాపూర్ గోదాములో, పౌరసరఫరాల సంస్థకు కస్టం మిల్డ్ బియ్యం సీఎంఆర్ డెలివరీని ప్రారంభించారు. ఇప్పటివరకు, వానాకాలం 2023-24 లో 58.62% సీఎంఆర్ డెలివరీ చేసి ఇంకా 57,121 మెట్రిక్ టన్నుల బియ్యం పెట్టవలసి ఉంది. అలాగే యాసంగి 2023-24 లో 31.34% సీఎంఆర్ డెలివరీ చేసి ఇంకా 1,47,333 మెట్రిక్ టన్నుల బియ్యం పెట్టవలసి ఉంది. ఇందులో భాగంగా, వానాకాలం 2023-24 లో 28,810 మెట్రిక్ టన్నుల బియ్యం ను పౌరసరఫరాల సంస్థకు డెలివరీ చేయుటకు కేటాయింపు జరిగినది. అదనపు కలెక్టర్ రెవెన్యూ మిల్లర్లు డెలివరీ చేసిన బియ్యం ను కూడా పరిశీలించారు. రైస్ మిల్లర్లందరూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి నాణ్యత ప్రమాణాలు పాటించి పౌరసరఫరాల సంస్థకు సీఎంఆర్ డెలివరీ చేయాలని, టెక్నికల్ అసిస్టెంట్ లు నాణ్యత ప్రకారం సీఎంఆర్ స్వీకరించాలని ఆదేశించారు. ఒకవేళ నాణ్యత ప్రమాణాలు పాటించనిచో అట్టి బియ్యం తిరస్కరించబడుతుందని తెలిపారు. అలాగే బాయిల్డ్ రైస్ మిల్లర్లు అందరూ కూడా తొందరగా బాయిల్డ్ కస్టం మిల్డ్ బియ్యం యఫ్.సి.ఐ కి డెలివరీ చేసి 100% పూర్తీ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లందరూ వానకాలం %ఐ% యాసంగి 2023-24 కు సంబంధించిన సీఎంఆర్ ప్రభుత్వానికి గడువులోగా అనగా సెప్టెంబర్ 30 లోపు డెలివరీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ హరీష్, జిల్లా రైస్ మిల్లర్ల అధ్యక్షులు కొమురవెల్లి చంద్రశేఖర్ మరియు ఇతర రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.



## ఆగస్టు 17,18,19 తేదీల్లో సిద్దిపేటలో పి డి ఎస్ యు. రాష్ట్రస్థాయి క్లాసులు

అక్షర విజేత సిద్దిపేటసిద్దిపేట ప్రెస్ క్లబ్ లో కరపత్రాలను ఆవిష్కరించిన నాయకులు.ఆగస్టు 17,18,19 తేదీల్లో సిద్దిపేట బి.జె.ఆర్ భవనంలో పీ.డీ.ఎస్.యు రాష్ట్రస్థాయి విద్యా ,వైజ్ఞానిక ,రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్, ప్రధాన కార్యదర్శి ఎస్కె.శ్రీకాంత్ ప్రకటించారు. గురువారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులను చైతన్యవంతం చేసి రాజకీయంగా తీర్చిదిద్దేందుకు ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు.దీనికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల నుండి వివిధ విశ్వవిద్యాలయాల నుండి విద్యార్థి ప్రతినిధులు పాల్గొంటారని ,వీరికి తరగతులు బోధించేందుకు ప్రొఫెసర్లు,మేధావులు సిద్దిపేటకు రానున్నారని తెలిపారు.మూడు రోజులపాటు సిద్దిపేట బిజెఆర్ భవనంలో జరగనున్న తరగతుల్లో జాతీయ అంతర్జాతీయ పరిస్థితులతో పాటు అనేక విషయాల పై లోతైన చర్చలు ఉంటాయని అన్నారు.అదే విధంగా విశ్రాంతి ఉపాధ్యాయులు జాన్ వెస్లీ,సత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు విద్యా వైజ్ఞానిక రాజకీయ అంశాల పై అవగాహన పెంచుకోవాలని ,విద్యారంగంలో వస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల పై పోరాటాలు నిర్వహించే బలమైన శక్తిగా ఎదగాలని దీని ద్వారా అంతరాలు లేని సమాజం ఏర్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది కొంపెల్లి విజయ్ కుమార్,పీ.డీ.ఎస్.యు విద్యార్థి నాయకులు రాణా ప్రతాప్ ,గ్యార గణేష్,కుమార్, నిరంజన్,దేవులపల్లి రమేష్ పాల్గొన్నారు.




## అందరికీ సమాన అవకాశాలు కాంగ్రెస్ తోనే సాధ్యం.

కాంగ్రెస్ నాయకులు బిపి నాయక్.



అక్షర విజేత తల్లాడ/బోనకల్:
ఎస్సీ వర్గీకరణ పైన సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామంటూ కాంగ్రెస్ నేత బీపీ నాయక్ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే తమ అభిప్రాయాన్ని మీడియాకు తెలియజేస్తూ గతంలో పలుమార్లు ఎస్సీ వర్గీకరణ చేయాల్సిందే కేంద్ర మంత్రులకు కొన్ని నివేదికలను అందజేశామని గుర్తు చేశారు. వర్గీకరణ అంశానికి కట్టుబడి ఉన్నామని, సమాజంలో అందరికీ సామాజిక న్యాయం జరిగేలా తీర్పురావడం హర్షణీయమని అన్నారు. జనాభా దమాషా ప్రకారం ఎవరు ఎంతో వారికి అంత సిద్ధాంతంతో ప్రతి వర్గానికి న్యాయం చేయడం కాంగ్రెస్ విధానమని, ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు భట్టి విక్రమార్క ద్వయం ఆధ్వర్యంలో దేశంలోనే మొట్టమొదటిసారిగా వర్గీకరణ చేసిన రాష్ట్రంగా తెలంగాణ ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడమే ధ్యేయం

– సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం షాలేం రాజు




అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:సింగరేణి కొత్తగూడెం ఏరియాకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి జులై నెలకు నిర్దేశించబడిన 9.98లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 9.18లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 92 శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగిందని అదే విధముగా 2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జులై వరకు 45.11లక్షల టన్నులకు గాను 41.76లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 93 శాతం ఉత్పత్తి లక్ష్యం సాధించామని రోడ్డు రైల్ ద్వారా 10.91 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని కొత్తగూడెం ఏరియా జిఎం షాలేం రాజు తెలిపారు. గురువారం రుద్రంపూర్ జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జులై వరకు 48.25 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని తెలిపారు. ఈ నెలలో జెవిఆర్ఓసి నందు 350 ఎమ్ ఎమ్ కిష్టారం ఓసి నందు 521 ఎమ్ ఎమ్ వర్షపాతం నమోదు అయినందు వలన కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించలేకపోయామని పేర్కొన్నారు. కారుణ్య నియామకాల క్రింద ఇప్పటి వరకు 582 వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరిగిందని 64 మందికి ఉద్యోగం బదులు ఏక మొత్తం చెల్లించటం జరిగిందని చెప్పారు. కొత్తగూడెం ఏరియాలో 10 లక్షల వరకు ఇంటి రుణం పై వడ్డీని హెచ్ బి ఎల్ ఐఆర్ఎస్ కింద దరఖాస్తు చేసుకున్న 291 మందికి గాను 230 మంది 2024-25 సంవత్సరమునకు గాను చెల్లింపు చెల్లించడం జరిగిందని ఇంకా 61 మందికి త్వరలో చెల్లించడం జరుగుతుందని తెలిపారు. పదవి విరమణ బోర్డు మెడికల్ మరణించిన ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లింపులు వారి వారసులకు డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ ప్రాసెస్ పెండింగ్ లో ఉన్నందున లేదా క్వార్టర్ కాళీ చేయని వారి గ్రాట్యుటీ అమౌంట్ ను పేమెంట్ చేయలేక పోయామని మిగిలిన అందరి గ్రాట్యుటీ మొత్తాలను చెల్లించామని అలాగే క్వార్టర్ కాళీ చేసిన వెంటనే మిగిలిన వారి గ్రాట్యుటీ అమౌంట్ ను పేమెంట్ చేస్తామన్నారు. అలాగే సిఎంపిఎఫ్ అమౌంట్ అందరికీ చెల్లించామన్నారు. విడో పెన్షన్ 48 క్లైమ్స్ అన్ని క్లియర్ చేశామని చెప్పారు.

కాంట్రాక్ట్ వర్క్ మెన్ కు ప్రమాద బీమా వర్తించే విధంగా హెచ్ డి ఎఫ్ సి బ్యాంకుతో సింగరేణి వారు ఎం ఓ యు చేసుకోవడం ద్వారా హెచ్ డి ఎఫ్ సి బ్యాంకులో నెలసరి జీతం ఖాతా కలిగి ఉన్న ప్రతి ఒక్క కాంట్రాక్ట్ కార్మికులకు 30 లక్షల పైచిలుకు ప్రమాద బీమా వర్తిస్తున్నందువలన ప్రతి కాంట్రాక్టు కార్మికుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిఎం ఎం. షాలెం రాజుతో పాటు ఎస్ఓ టు జిఎం జివి కోటి రెడ్డి, ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజిఎం (ఫైనాన్స్) కే.సుమలత, డిజిఎం (పర్సనల్) బి.శివ కేశవ రావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్, ఏజెంట్ పివికే.5ఇంక్లైన్ బి.రవీందర్, ప్రాజెక్టు ఆఫీసర్ జికేఓసి రమేష్, ఏరియా వర్క్ షాప్ డిజిఎం (ఈ అండ్ ఎం) టి.శ్రీకాంత్, సీనియర్ పిఓ మజ్జి మురళి, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ బి.తౌర్య, సింగరేణి సేవ సమితి కొ-ఆర్డినేటర్ సాగర్ పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు.

# జగదేవపూర్ లో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

అక్షర విజేత గజ్వేల్: బి అర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే లు సబితా ఇంద్రారెడ్డి సునీత లక్ష్మారెడ్డి పై అనుచిత వాక్యాలు చేశారని ఆరోపిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు గురువారం జగదేవపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.రేవంత్ రెడ్డి సబితా ఇంద్రారెడ్డి పై చేసిన తప్పుడు విమర్శనలను ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం అహంకారంతో రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని మడ్డి పడ్డారు,ఇద్దరు మహిళ ప్రజా ప్రతినిధులపై చేసిన వాక్యాలను వెనక్కి తీసుకొని రేవంత్, బట్టి, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి,గజ్వేల్ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ ఎక్బల్,గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుద్ధనాగరాజు,బిఆర్ఎస్ పార్టీమండల యూత్ అధ్యక్షులు రాజు గౌడ్, మాజీ ఎంపిటిసి కవిత శ్రీనివాస్ రెడ్డి. మాజీ ఎంపిటిసిల పోరం మండల అధ్యక్షులు కావ్య దర్గయ్య ,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు దాచారం కనకయ్య, మాజీ సర్పంచులు యాదవ రెడ్డి రాజేశ్వరి రవి,చంద్రం.బాలక్ష్మి ఐలయ్య,ఉప సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు మల్లేశం,బి అర్ ఎస్ పార్టీ నాయకులు విజయ్ కుమార్, రాములు,మహేష్,కరుణాకర్,ఆంజనేయులు,శ్రీను, కృష్ణ, టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల మహానాడు నిరసన

అక్షర విజేత సిద్దిపేటగురువారం రోజు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున దీన్ని వ్యతిరేకిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం సిద్దిపేట అంబేద్కర్ సర్కిల్ వద్ద చేయడం జరిగింది. మాల మహానాడు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జంజీరపు ఎల్లేష్ మాట్లాడుతూ.ఈ తీర్పు రాజ్యాంగ విరుద్ధమని 341 ఆర్టికల్ తుంగలో తొక్కడమని దీన్ని సవాలు చేస్తూ 9 మంది జడ్జిల బెంచ్ కి తీసుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. అలాగే అసెంబ్లీలో గురువారం రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యుత్సాహంగా ఆర్డినెన్స్ తెచ్చి ఇప్పటినుండి ఉద్యోగాల అవకాశాలు ఇస్తామనడం విడ్డూరమని మాలలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి గెలిపించినందుకు వ్యతిరేకంగా మాట్లాడడం శోచనీయమని ఖండిస్తున్నామని వ్యాఖ్యలను ఆగస్టు 8 9 10 తేదీల్లో జంతర్ మంతర్ వద్ద హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం ఉంటుందని ఇందులో పెద్ద ఎత్తున మాలలు పాల్గొనవలసిందిగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బొమ్మల విజయ్ మాట్లాడుతూ పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్మించి మాలల సత్తా ఏందో చూపిస్తానని ఆయన తెలియజేయడం జరిగింది .జిల్లా ప్రచార కార్యదర్శి జి దేవదాసు మాట్లాడుతూ పార్లమెంట్లో మాల ఎంపీల ద్వారా చట్టసభలను స్తంభింప చేస్తామని ఆయన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు పాకనాటి రాజు మాజీ జిల్లా కార్యదర్శి మేడిపల్లి ఎల్లేష్ పట్టణ యూత్ అధ్యక్షులు బొమ్మల అజయ్. సంపత్ కుమార్. ప్రవీణ్ బిట్ల పరశురాములు సందీప్ నవీన్ వంశీ రాజు పాల్గొన్నారు.




## మద్యం సేవించి వాహనాలు నడిపిన 30, మందికి జరిమానా

అక్షర విజేత గజ్వేల్ :సిద్దిపేట జిల్లా, గజ్వేల్ పట్టణ పరిసర ప్రదానకూడళ్ళలో గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు,సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా,30, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా గురువారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 30 మందికి ? 19,500/-వేల రూపాయల జరిమాన విధించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అనుకూల తీర్పును స్వాగతించిన యనమల

సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన ........

టిడిపి పాలిటీ బ్యూరో సభ్యుడు యనమల.



అక్షర విజేత కోటనందూరు.షెడ్యూల్ కులాల వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు శాసనమండలి సభా నాయకుడు యనమల రామకృష్ణుడు స్వాగతించారు. సంక్షేమ రాజకీయ చరిత్రలో ఇది ఒక మైలు రాయిగా ఆయన అభివర్ణించారు. మంద కృష్ణ మాదిగ నేతృత్వంలోని ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటం ఫలించిందని అంతిమ విజయం సాధించారని యనమల పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వర్గీకరణ అమలు చేయడానికి ఆనాడు చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వానికి ఈ క్రెడిట్ దక్కుతుందన్నారు. వర్గీకరణ అంశం చాలా కాలంగా పెండింగ్లో ఉందని, తాజాగా సుప్రీంకోర్టు అంతిమ నిర్ణయం హర్షణీయమని యనమలకు పేర్కొన్నారు.

## భూ కబ్జాపై కలెక్టర్ కు ఫిర్యాదు



అక్షర విజేత సిద్దిపేటబెజ్జంకి మండలంలోని గూడెం, కల్లేపల్లి గ్రామాల శివారులో ఏడెకరాల ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేశారని గూడెం గ్రామానికి చెందిన గ్రామస్థులు గురువారం రోజు కలెక్టర్ మనుచౌదరికి ఫిర్యాదు చేశారు. ఆయనకు వినతిపత్రం అందించి మాట్లాడారు. గత తహశీల్దార్ అక్రమంగా కొందరికి పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చారని, దీంతో వారు కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్నారని వెంటనే ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.

# ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరోఎస్సీ వర్గీకరణ అంశం సుప్రీంకోర్టులో తీర్పు అనుకూలంగా రావడం యావత్ మాదిగ జాతి విజయం గా భావిస్తున్నాను జాతి కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు విజయాన్ని అంకితం చేస్తున్నాం 30 సంవత్సరాలుగా ఉద్యమాన్ని నడిపిస్తున్న లిమంద కృష్ణన్న యావత్తు జాతి రుణపడి ఉంటుంద పత్రికా ముఖంగా



తెలియజేస్తున్నా .దీనికి సహకరించిన కేంద్ర బిజెపి ప్రియత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి అమిత్ షా కి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రస్తుత కేంద్ర మంత్రివర్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం....కొంగలి శ్రీకాంత్ అడ్వకేట్ బిజెపి ఎస్సీ మోర్చా పాలమూరు జిల్లా అధ్యక్షులు జడ్చెర్ల నియోజకవర్గం

# తెలంగాణ ఆడబిడ్డలను అగౌరవపరిచినందుకు నిరసనగా సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం...

అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రివర్యులు లక్ష్మారెడ్డి ఆదేశానుసారం ఉర్కొండ మండలం కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిల పైన ముఖ్యమంత్రి చేసిన నీచమైన వ్యాఖ్యలకు నిరసనగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం చేయడం జరిగింది.రాష్ట్ర నాయకులు గిరి నాయక్ మరియు ఉర్కొండ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుత రేవంత్ రెడ్డి నిండు సభలో తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం, స్థానం ఉందన్న కనీస సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతావంటూ, ఆడబిడ్డలను నమ్ముకుంటే ముంచుతారంటూ... జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా తన స్థాయి మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు.



# చెరువులు, కుంటలపై భద్రత చర్యలు చేపట్టాలి

కలెక్టర్ ఎం. మను చౌదరి

అక్షర విజేత గజ్వేల్:ఎచ్ఎండిఎ పరిధిలోని జిల్లాలో గల మర్కుక్, ములుగు, వర్గల్ మండలాల్లో గల చెరువులు, కుంటలకు సంభందించిన భద్రత చర్యల చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కాన్ఫరెన్స్ హాల్ లో ఆయా మండల రెవెన్యూ, నీటిపారుదల, భూ-సర్వే అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ఎచ్ఎండిఎ పరిధిలో జిల్లాలోని 3మండలాల్లో మొత్తం చెరువులు, కుంటలను సర్వే అధికారులు భూ-విస్తీర్ణం రికార్డులను పరిశిలించి మ్యాప్ లను సిద్ధం చెయ్యాలి. మండల రెవెన్యూ, భూ-సర్వే, నీటిపారుదల శాఖ అధికారులు ఆయా చెరువులు, కుంటల ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో పరిశిలించాలి. ఆయా గ్రామా పంచాయతీలలో వాటి భూ సర్వే మ్యాప్, సర్వే నంబర్ లను గోడపై అతికించాలి. ఎచ్ఎండిఎ అధికారుల



మార్గదర్శకాల ప్రకారం ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి వాటి భద్రత చర్యల గుర్చి చర్చించాలని అదికారులకు తెలిపారు. అందరు అదికారులు సమన్వయంతో ఈ భద్రత చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డిఓ బన్సీలాల్, ఎడి సర్వేలాండ్ వినయ్ కూమార్, కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్, ఆయా మండల తహసీల్దార్లు, సర్వేయర్లు, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయలో ఘనంగా వరల్డ్ వైడ్ వెబ్ డే వేడుకలు.

అక్షర విజేత అరకులోయ అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వరల్డ్ వైడ్ వెబ్ డే వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో వరల్డ్ వైడ్ వెబ్ డే కేకును ఆయన కట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థునులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 35 ఏళ్ల క్రితం సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన దగ్గర నుండి క్షణములో ప్రపంచం కళ్ళ ముందు ఉంటుందని ఆయన అన్నారు. అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రతి ఒక్కరికి అనేక వి%శీ%తలు విశేషాలు.. విడ్డూరాలు తెలుస్తున్నాయని ఆయన అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ పి. చలపతిరావు మాట్లాడుతూ వరల్డ్ వైడ్ వెబ్ డే ను మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ అనేది కేవలం పదం మాత్రమే కాదని దీని ద్వారా ప్రపంచమే మన అరచేతిలో ఉంటుందని ఆయన అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకే కాకుండా ప్రపంచాన్ని శోధించాలనుకునే ప్రతి ఒక్కరికి డబల్యూ డబల్యూ డబల్యూ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలియజేశారు.కంప్యూటర్ అధ్యాపకురాలు బి సరస్వతి మాట్లాడుతూ 1989లో సర్ బర్నర్స్ లీ వరల్డ్ వైడ్ వెబ్ ను కనుగొన్నారని ఆగస్టు ఒకటవ తేదీన దీనిని కను కొనడం వలన నాటినుండి ఆగస్టు ఒకటవ తేదీన వరల్డ్ వైడ్ వెబ్ డే దినోత్సవం ఘనంగా జరుపుకుంటూ వస్తున్నామన్నారు. ప్రపంచం యావత్తు సాంకేతిక పరిజ్ఞానంతో పరుగులు పెడుతుందంటే అందుకు డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు కారణమని ఆమె తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, భోధన నేతర సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థుల భవిష్యత్తును బంగారు మయం చేసే భవిత కేంద్రం.

ఎంఈఓ మోహన్ రావు

అక్షర విజేత అరకులోయ .అరకులోయ విద్యార్థుల భవిష్యత్తును భవిత కేంద్రం బంగారుమయం చేస్తుందని అరకులోయ మండల విద్యాశాఖ అధికారి-1 మోహన్ రావు అన్నారు. స్థానిక మండల కేంద్రంలో భవిత (సిడబ్ల్యూఎస్ఎన్) కేంద్రాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిత కేంద్రం వలన విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని అలాగే ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని భవిత కేంద్రాన్ని ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ విద్యార్థుల విద్యాపటిమను ఉపాధ్యాయుల పనితీరును పరిశీలిస్తూ తగు సలహాలు సూచనలు అందిస్తూనే ఉంటానని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు, పిల్లల హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేశారు. భవిత కేంద్రం సిడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులకు టిఎల్ఎంఎస్ లను ప్రదర్శించారు. విద్యార్థులపై ఉపాధ్యాయులు చూపిస్తున్న శ్రద్ధపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో భవిత కేంద్రము ఉపాధ్యాయులు,సీఆర్పీలు రమేష్, వాసుదేవ్,బలరాం, మాణికమ్మ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల మేళా



అక్షరవిజేత:- భూర్గంపహాడ్ , ఇ కార్యక్రమం భూర్గంపహాడ్, మండల పరిషత్ కార్యాలయంలో జరిగినది యీ సభలో భుగంపహాడ్, తహశీల్దార్, మండల పరిషత్ అఫిసర్, విలేజ్ బస్ ఆఫీసర్ బి ఆర్ కే రెడ్డి మరియు తదితరులు పల్గున్నారు దివ్యాంగులు బాస్ పాస్ పొందుటాకు సమర్పించాల్సిన పాత్రలు 1.సదరం క్యాంప్ వైద్యులచే జరిచేయ బడిన పాత్రము,2.అధర్ ధ్రువీకరణ పత్రము. 3.రెండు ఫోటోలుసామాజికబాధ్యతగా ,టి యస్ ఆర్ టి సి దివ్యాంగుల ఇన సోదరి సోదరులకు 50/: రయితీ థో ప్రయాణిం చే సదుపాయం కల్పి చబడ్డది

# గజ్వేల్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు



అక్షర విజేత గజ్వేల్సుప్రీం కోర్ట్ ఎస్సీ,ఎస్టీ, వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సిద్దిపేట జిల్లా, గజ్వేల్ నియోజకవర్గం లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం, చేసి పూల దండలు వేసి అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాకాయ కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి మాదిగ మాట్లాడుతూ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వాధర్యంలో 3 దశాబ్దాల పైగ సాగిన పోరాటంలో ఈరోజు సుప్రీంకోర్టు ఎస్సి వర్గీకరణ కు తీర్పు వచ్చిన సందర్భంగా సంబరాలు జరుపుకోవడం జరిగిందని ఈరోజు చరిత్రలో లిఖించదగ రోజు అని రాబోయే రోజుల్లో మాదిగలకు మంచి రోజులు రాబోతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మైసరాములుమాదిగ ముంద్రాతి కృష్ణమాదిగ, బెల్లి శ్యామల, పొన్నాల కుమార్ మాదిగ, నాగభూషణంమాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# బాలగంగాధర్ తిలక్ చిత్రాన్ని సబ్బుబిళ్ళ మీద చిత్రం

ఘన నివాళులు అర్పించిన్న రామకోటి రామరాజు

అక్షర విజేత గజ్వేల్:గొప్ప సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు, లోకమాన్య బాలగంగాధర్ తిలక్ వర్ధంతి సందర్బంగా అయన చిత్రాన్ని సబ్బుబిళ్ళ మీద అద్భుతంగా చిత్రించి ఘన నివాళులు అర్పించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వరాజ్యం నా జన్మ హక్కు అనే నినాదంతో ప్రతి భారతీయుడిలో స్వతంత్ర కాంక్షను రగిలించారు. జాతీయ ఉద్యమాన్ని కొత్త పుంతలు తొక్కించి. బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ అన్నారు. అయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలన్నారు.



## స్వచ్ఛంద సేవకుడికి యువత సన్మానం:



**అక్షర విజేత, నారాయణఖేడ్:** మనూర్ మండలంలోని బోరంచ గ్రామానికి మరియు తదితర గ్రామాలకు చెందిన యువత గుఱ్ఱపు మచ్చేందర్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మెన్ గుఱ్ఱపు మచ్చేందర్ . మర్యాదపూర్వకంగా కలిసి వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఇంకా నియోజకవర్గంలో చేయులని వారిని సన్మానించినారు.వారితో పాటుగా రాష్ట్ర ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ కమలపూర్ మారుతి,%ూవీజ% మాజీ వైస్ చైర్మన్ బాషిత్,నారాయణఖేడ్ మండల తాజా మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,సంగారెడ్డి జిల్లా జాగృతి మాజీ అధ్యక్షులు అరుణ్ రాజ్ శేరికర్,నారాయణఖేడ్ మున్సిపల్ 4వ వార్డ్ నాయకులు శ్రీకాంత్,హర్షవర్ధన్ రెడ్డి, ఉన్నారు.

## పాడే మోసిన వంటేరు ప్రతాపరెడ్డి




**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ మండలంలోని రిమ్మనగూడ గ్రామానికి చెందిన నల్ల శ్రీధర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ నల్ల శ్రీధర్ అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసిన వంటేరు ప్రతాపరెడ్డి వారి వెంట బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హాజ విరాసత్ రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, గజ్వేల్ మాజీ జెడ్పిటిసి బొల్లారం ఎల్లయ్య, కృష్ణారెడ్డి, తదితరులున్నారు.

## మండల కేంద్రంలో శనివారం రోజున మేడిపల్లి రూపా దేవి సంస్మరణ సభ



**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ధర్మపత్ని కీ.శే. మేడిపల్లి రూపాదేవి సంస్మరణ సభను శనివారం రోజున చొప్పదండి మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ఉమ్మడి జిల్లాకి చెందిన శాసనసభ్యులు, సీనియర్ నాయకులు, పాల్గొంటారని తెలిపారు అలాగే చొప్పదండి నియోజకవర్గంలోని ఆరు మండలాల కాంగ్రెస్ శ్రేణులు, అధికారులు, ప్రజలు పాల్గొంటారని తెలిపారు.

# హరికిషన్ సింగ్ సుర్జీత్ కు నివాళి

**అక్షర విజేత కొండపాక** సంవత్సరాల వయస్సులో బ్రిటిష్ పాలనకు వ్యతిరేఖంగా పోరాటం చేసి, లాఠీల దెబ్బలు, బుల్లెట్ల మోతల మధ్య బ్రిటిష్ జెండాను తొలిగించి జాతీయ జెండాను ఎగరేసిన ధీరుడు హరికిషన్ సింగ్ సుర్జీత్ 16వ వర్ధంతి సందర్భంగా వెలికట్ట గ్రామం అంబేద్కర్ విగ్రహం ముందు ఆయన ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూకమ్యూనిస్ట్ నవరత్నాల లో ఒకరు..%ఞావీ% అఖిల భారత కార్యదర్శిగా.తన సామాన్య జీవితన్ని ప్రజలకు అంకితం చేసిన మంచి కమ్యూనిస్ట్ అమరజీవి కామ్రేడ్ హరికిషన్ సింగ్ సూర్జిత్ అన్నారు. సిపిఐ(యం) అగ్రనాయకులు కామ్రేడ్ హరికిషన్సింగ్ సూర్జిత్ పార్టీని ఏర్పాటు చేయటంలో ఒకరుఅన్నారు.హరికిషన్ సింగ్ సూర్జిత్ ఏడున్నర దశాబ్దాల రాజకీయ జీవితం బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలతోప్రారంభమైందన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ,అఖిల భారత కిసాన్ సభలకు జాతీయ నాయకునిగా గుర్తింపు పొందటానికి ముందు పంజాబ్లో కమ్యూనిస్టుపార్టీ,కిసాన్సభల నిర్మాణంలో ప్రధానపాత్ర పోషించారు.భగత్సింగ్ అమరత్వంతో ఉత్తేజం పొంది సూర్జిత్ తన విప్లవ రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు1932 మార్చిలో 16 సంవత్సరాల వయస్సులో హెూషియార్పూర్ జిల్లాకోర్టుపై మూడురంగుల జండాను ఎగురవేశారు.ఆయనను అరెస్టుచేసి బాలనేరస్తులను సంస్కరించే స్కూలుకు పంపించారు.జైలునుండి విడుదలైన తర్వాత పంజాబ్లో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించటానికి పూనుకున్న మొదటితరం నాయకులతో ఆయనకు సంబంధాలు వచ్చాయి1934లో ఆయన కమ్యూనిస్టుపార్టీలో చేరారు. 1935లో కాంగ్రెస్ సోషలిస్టుపార్టీలో సభ్యునిగా చేరారు.1938లో పంజాబ్ రాష్ట్ర కిసాన్సభ



కార్యదర్శిగా ఎన్నికయ్యారు. స్వాతంత్ర్యానికి ముందు ఎనిమిది సంవత్సరాలతో కలుపుకొని పది సంవత్సరాలు జైలుశిక్ష అనుభవించారు.ఎనిమిది సంవత్సరాలు అజ్ఞాతవాస జీవితం గడిపారు.1964లో పార్టీలో చీలిక వచ్చేవరకు ఆయన పార్టీ నాయకత్వంలో కొనసాగారు. రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాడి,భారత కమ్యూనిస్టుపార్టీ(మార్క్సిస్టు)ను ఏర్పాటుచేసినముఖ్యనాయకులలో ఆయన కూడా ఉన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం, రైతాంగ ఉద్యమాన్ని అభివృద్ధి చేయటంలో ఆయనకున్న అనుభవంతో కమ్యూనిస్టు ఉద్యమంలో ఎక్కడ అతివాద పెడపోకడలు వ్యక్తమైనా వాటికి వ్యతిరేకంగా అఖిల భారత కిసాన్ సభకు దీర్ఘకాలం పాటు అధ్యక్షునిగానూ,కార్యదర్శిగానూ బాధ్యతలు నిర్వర్తించాడు. ఆయన ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొమురవెల్లి కనకయ్య,తాటోజు రవీంద్ర చారి,సిఐటియు మండల నాయకులు బర్మ కొమురయ్య, సిపిఎం వెలికట్ట గ్రామ శాఖ సభ్యులు అమ్ముల పరుశరాములు, బాలయ్య,మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు

# చీకటికి.చిరునామా మణుగూరు రైల్వే స్టేషన్ రోడ్డు

### వెలగని వీధి లైట్లు ప్రయాణికులకు తప్పని ఇక్కట్లు

**అక్షర విజేత మణుగూరు** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియా పరిధిలో రైల్వే స్టేషన్ కు రాత్రి సమయంలో రహదారి ప్రయాణం వీధిలైట్లు వెలగక పోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, ప్రయాణంతోపాటు ఎంతో ఆహ్లాదకరంగా ఉండటంతో ఈ రోడ్డులోనే సింగరేణి ఉద్యోగులతో పాటు అనేకమంది వాకింగ్ కూడా చేస్తారు, సింగరేణి పునరావాస న్యూ పద్మ గూడెం తో పాటు తో తోగ్గుడెం,రాయన్నపేట ప్రజలకు కూడా ఇదే ప్రధాన రహదారి, కాగా పీకే ఓ సీ నుండి బొగ్గు రవాణా టిప్పర్లు నిరంతరం ఈ రహదారిపై తిరుగుతూ ఉంటాయి చాలా కాలంగా ఈ రోడ్డులో వీధిలైట్లు వెలగడం లేదని కార్మిక సంఘాలు అధికారుల దృష్టికి ఎన్ని సార్లు తీసుకు వెళ్లినా ఫలితం శూన్యం అని నాయకులు వాపోతున్నారు, లైట్లు ఏర్పాటు చేసినా కూడా అసాంఘిక శక్తులు తమ కార్యక్రమాలకు అడ్డంకిగా ఉన్నాయని లైట్లు రాళ్లు విసిరి పగలగొడుతున్నారని సంబంధిత అధికారులు సమాధానం చెప్పడం ఆశ్చర్యకరం, అదే నిజమైతే వీధిలైట్లు ఏర్పాటు చేయకుండా అసాంఘిక శక్తులకు ఈ రకమైన ప్రోత్సాహం అందిస్తున్నారా అన్నది పలువురి ప్రశ్న ? వీధిలైట్లు లేక రాత్రి సమయాల్లో ఈ రోడ్డులో అనేక ప్రమాదాలు కూడా చోటు చేసుకున్నాయి, రాళ్లు విసిరనా కూడా పగలని విధంగా లైట్లకు రక్షణ కవచం ఏర్పాటుచేసి అధికారులు లైట్లు ఏర్పాటు చేయాలే గాని ఇదేం సమానమని పలువురు ఆశ్చర్యాన్ని గురవుతున్నారు,రైల్వే స్టేషన్ ప్రయాణికులు పాదచారులు వాకింగ్ మరియు విధులకు హాజరయ్యే గని కార్మికుల సంక్షేమం దృష్ట్యా సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా పొంతనలేని సమాధానాలు చెప్పకుండా వెంటనే రైల్వే స్టేషన్ రోడ్డులో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఏరియా జిఎం దుర్గం రామచందర్. వెంటనే స్పందించాలని కార్మికులు పాదచారులు ముక్త కంఠంతో కోరుతున్నారు.



### వేద ఇంటర్నేషనల్ స్కూల్లో

# ఆషాడమాస మైసమ్మ బోనాల సందడి

**అక్షర విజేత కొండపాక** పాఠశాల దశ నుండే పిల్లలకు ఆటా – పాటల తో పాటు తో పాటు పండుగలు వాటి విలువల పట్ల అవగాహన కల్పించడం మన రేపటి భావితరాలకు సాంస్కృతి సాంప్రదాయాలను అందించిన వాళ్ళము అవుతామని కొండపాక వేద ఇంటర్నేషనల్ పాఠశాల ఉపాద్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు పాఠశాలలో విద్యార్థుల తో కలిసి ఆషాఢం మైసమ్మ బోనాలు కార్యక్రమం నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలోని వేదా ఇంటర్నేషనల్ పాఠశాలలో పాఠశాల ఉపాద్యాయ బృందం ఆధ్వర్యంలో ఆషాఢమాసం మైసమ్మ బోనాలు కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,



తల్లితండ్రులు పాల్గొని మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించే కార్యక్రమం డప్పు దరువులు , శివసత్తుల పూనకాలు , విద్యార్థుల కేరి%శీ%తల మధ్య కన్నుల పండుగగా జరుపుకున్నారు అనంతరం విద్యార్థులు బోనాల విశిష్టత పై , రాష్ట్ర సాంస్కృతి , సాంప్రదాయాల పై చేసిన నృత్యాలు కేరింతలతో పాఠశాల ప్రాంగణం దద్దరిల్లింది ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ కాకతీయుల కాలం నుండి అమ్మవార్లకు బోనాలు సమర్పించే ఈ సంప్రదాయం మొదలైనట్లు తెలిపారు రేపటి భావి భారత పౌరులైన విద్యార్థులకు పాఠశాలలో చదువుతో పాటు , పండుగలు వాటి విశిష్టతల పై సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు

అక్షర విజేత

## చిగురుమామిడి ఇంచార్జ్ ఎంపీడీవో గా మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్



అక్షర విజేత:చిగురుమామిడి:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల పరిషత్ కార్యాలయంలో సూపరెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న మహమ్మద్ కాజామోయినుద్దిన్ ఇన్చార్జ్ ఎంపీడీవో గా గురువారం బాధ్యతలు చేపట్టారు. చిగురుమామిడి ఎంపీడీవో గా విధులు నిర్వర్తిస్తున్న మధుసూదన్ ఉన్నత చదువుల కోసం మూడు నెలలు సెలవు పై వెళ్లినట్లు వారు తెలిపారు.

## సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన గొంగళ్ళ రంజిత్ కుమార్



అక్షర విజేత గద్వాల్ టౌన్ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని స్వాగతిస్తున్నామని, వర్గీకరణ సమర్ధనీయమని దీనిపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కలిపిస్తూ ఆదేశాలు జారీ చేసిన సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ తెలిపారు.దశాబ్దాల నుంచి ఎస్సీ వర్గీకరణ సాధనకై కృషి చేస్తున్న పోరాట యోధుడికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీఆర్ఎస్ నాయకులు నిరసనలు

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధికొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఎన్. టి. ఆర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. బీఆర్ఎస్ నాయకురాలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క చేసిన వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట బీఆర్ఎస్ నాయకత్వం ఆదేశాల మేరకు కాగజ్ నగర్ లో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. బీఆర్ఎస్ మహిళలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




# మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి

### బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల శాఖ ఆధ్వర్యంలో వెలికట్ట చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



అక్షర విజేత కొండపాకనిన్న తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణ మహిళా ఎమ్మెల్యేలను మరియు తెలంగాణ ఆడబిడ్డలను కించపరుస్తూ మాట్లాడిన మాటలకు నిరసనగా ఈరోజు కొండపాక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వెలికట్ట చౌరస్తాలో పెద్ద ఎత్తున నిరసన తెలియజేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ మరియు రైతుబంధు మాజీ కోఆర్డినేటర్ రాగాల దుర్గయ్య, మాజీ ఎంపీపీ బొద్దుల కనకయ్య గార్లు మాట్లాడుతూ నాలుగు పార్టీలు మారిన రేవంత్ రెడ్డి ఇతరులకు నీతులు చెప్పడం దురదృష్టకరమని అలాంటి వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండడం తెలంగాణ ప్రజలంతా సిగ్గుపడాల్సిన అవసరం వచ్చిందని తెలిపారు.నిండు శాసనసభలో 40 సంవత్సరాలు రాజకీయంగా పూర్తి అనుభవమున్న రాజకీయ కుటుంబం నుండి వచ్చిన మాజీ మంత్రి ప్రస్తుత శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి గారిని కించపరచడం ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డికి తగదు అని అన్నారు.అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరు చూస్తుంటే యావత్ తెలంగాణ మహిళలందరినీ అవమానించినట్లు, కించపరిచినట్లు ఉన్నదని అన్నారు.మహిళలను మరియు మహిళా శాసనసభ్యులను కించపరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వెంటనే క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పర్యటన ఎక్కడున్నా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అడ్డుకొని తీరుతామని కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లో తిరగనిచ్చే పరిస్థితి లేదని హెచ్చరించారు.ఓటుకు నోటు కేసులో పట్టపగలు దొరికిన దొంగ రేవంత్ రెడ్డి ఇతరులకు నీతులు చెప్పడం వస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దోమల ఎల్లం, పెద్దఅంకుల శ్రీనివాస్ గౌడ్, దొమ్మాట మహిపాల్ రెడ్డి ,ఏమల్ల రాజిరెడ్డి, అంబటి భాను గౌడ్, రాముల యాదగిరి, గోనె శ్రీనివాస్, పిల్లి నాగరాజు, పిడిశెట్టి శ్రీనివాస్, సున్నం భాస్కర్, చెప్యాల చిరంజీవి, కొండపాక కుమార్ యాదవ్, ఘనమైన కనకయ్య, మర్పడగా బాల నరసయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు షెల్లపురం కనకయ్య, కాశిరెడ్డి మహిపాల్ రెడ్డి, సింగాటం రాములు, నరిగొప్పుల లింగం గౌడ్, దొమ్మాట చంద్రశేఖర్, కోడెల యాదగిరి, దున్న సాయిలు, మల్ల గౌడ్, కొత్త కిష్టయ్య, సీత రాజు యాదవ్, దమ్మకపల్లి ఆరే రాజు, మార్క పాండు, సౌల తిరుపతి, రాముల భాను, దండుగుల సంపత్, సార్ల కనకయ్య, చిక్కుడు బాను, పల్లె బాబు, బసవరాజు నవీన్ చంద్, మెరుగు శివ, కెమ్మసారం సంతోష్, ఆరెళ్ళ అఖిల్ (పైల్వాన్) గౌడ్, గాదగోని రాకేష్ గౌడ్, భూనాద్రి రంజిత్, గున్నాల భరత్(బన్నీ) గౌడ్, రోశిలి రాజు, పిల్లి అశ్వద్ధామ, ఎర్రమైన నర్సింలు తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# ఆపరేషన్ ముస్కాన్ తో 143 మంది పిల్లలు రెస్క్యూ

అక్షర విజేత సిద్దిపేటఆపరేషన్ ముస్కాన్ -ఎక్స్ నెల రోజులలో 143 మందిని రెస్క్యూ చేసి వారి తల్లిదండ్రులకు మరియు బంధువులకు అప్పగించడం జరిగింది.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలి.బడి ఈడు పిల్లలు బడులలో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.రాష్ట్ర దేశ అభివృద్ధి యువతపై ఆధారపడి ఉంటుంది.సంబంధిత షాపు యజమానులపై 11 కేసులు నమోదు చేయడం జరిగింది.

ఆపరేషన్ ముస్కాన్ -ఎక్స్ జులై 1 నుండి 31 వరకు నెల రోజులపాటు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ - ఎక్స్ పోలీస్ అధికారులు సిబ్బంది మరియు జిల్లా , చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంటు అధికారులు మరియు సిబ్బందితో నెల రోజులపాటు రిస్క్యూ ఆపరేషన్ చేయడం జరిగింది. రిస్క్యూ ఆపరేషన్ లో 143 మంది మగ పిల్లలు 121, ఆడపిల్లలు 22 మంది, పిల్లలు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్గడ్, నేపాల్, బీహార్, కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మేఘాలయ ,రాష్ట్రాలకు చెందిన పిల్లలను వారి తల్లిదండ్రులకు మరియు బంధువులకు అప్పగించడం జరిగింది. బాల కార్మికులతో పనిచేయించుకుంటున్న యజమానులపై జిల్లాలో 11 కేసులు నమోదు చేయడం జరిగింది. రిస్క్యూ చేసిన వారిలో కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హొటళ్లలో పనిచేస్తూ పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న, ఇటుక బట్టీలలో, బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులను మరియు బంధువులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి అప్పగించడం జరిగింది. బాల కార్మికులతో పని చేయిస్తున్న వారిపై జిల్లాలో 11 కేసులు నమోదు చేయడం జరిగింది. సంబంధిత షాపు యజమానులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తీసుకోవడం జరుగుతుందన్నారు.

సిద్దిపేట డివిజన్ పరిధిలో మగ పిల్లలు/85 మంది, ఆడపిల్లలు 16 మంది బాల కార్మికులు మొత్తం 101 మంది పిల్లలు గజ్వేల్ డివిజన్ పరిధిలో/ మగ పిల్లలు25 మంది, ఆడపిల్లలు 05 మంది బాల కార్మికులు మొత్తం 30 మంది పిల్లలు హుస్నాబాద్ డివిజన్ పరిధిలో మగ పిల్లలు /11 గురు, ఆడపిల్లలు/01 బాల కార్మికులు. మొత్తం 12 పిల్లలు

ఆపరేషన్ ముస్కాన్ -ఎక్స్ విజయవంతం చేసిన నోడల్ అధికారి అడిషనల్ డీసీపీ లా %ంఽ% ఆర్డర్ ఎస్. మల్లారెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, ప్రతిరోజు మానిటర్ చేయడం జరిగింది, అందుకుగాను అడిషనల్ డీసీపీ ని మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులను సిబ్బందిని పోలీస్ అధికారులను సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.2023 జులై నెలలో ఆపరేషన్ స్మైల్-9 లో 48 మంది బాల కార్మికులను రిస్క్యూ చేయడం జరిగింది. మగ పిల్లలు 41 మంది, ఆడపిల్లలు-07 మంది, బాల కార్మికులతో పని చేయిస్తున్న యజమానులపై 02 కేసులు నమోదు చేయడం జరిగింది.సంవత్సరం పొడవునా ఏ రోజైనా ఎప్పుడైనా ఎక్కడైనా బాల కార్మికులతో పనిచేయించినట్లు కనబడితే వెంటనే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సూచించారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.



# సంక్షేమ హాస్టల్ సమస్యలపై పట్టించ్చుకునే నాధుడే లేడా

### మూతపడ్డ హాస్టల్లకు కారణమైన వార్డెన్ లకు వేరొక హాస్టల్స్ కు ట్రాన్స్ఫర్ చేయడం సిగ్గుచేటు

### సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలపై పట్టించుకోవాలి

అక్షర విజేత కొండపాకసిద్దిపేట :భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట రాత్రి బస కార్యక్రమం నిర్వహించడం జరిగింది దాని అనంతరం ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆమదాల రంజిత్ రెడ్డి దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల కోసం అర్ధరాత్రి 12 గంటలకు జిల్లా కలెక్టరేట్ ఎదుట విద్యార్థుల సమస్యలు కోసం పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుకూలంగా డైట్ మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని పెండింగ్ లో ఉన్న బకాయిలు చెల్లించాలని



విద్యార్థులకు పుస్తకాలు బ్యాంగ్ లు అందించాలని శిథిలవస్థకు ఉన్నటువంటి హాస్టల్ నూతన భవనాలకు ఏర్పాటు చేయాలని 2016 డీలిమిటేషన్ లో నూతనంగా ఏర్పడిన కొత్త మండలాల్లో హాస్టల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయాలని రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట %ాఫీ×% ఆధ్వర్యంలో ఎనాయకులు కలెక్టరేట్ ఎదుట బస చేయడం జరిగిందనీ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సంక్షేమ హాస్టల్ విద్యార్థుల పరిష్కరించాలని రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేకంగా ఉద్యమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు దాని అనంతరం పోలీసులు ఎస్ఎఫ్ఐ నాయకులపై దురుసుగా అరెస్టు చేయడం జరిగిందనీ వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కొండా సంజీవ్ కుమార్ జిల్లా సహాయకార్యదర్శి గుండె అరుణ్ జిల్లా నాయకులు చెప్పాల సంతోష్ తాడూరి భరత్ కుమార్ బత్తుల అభి చుంచు రజినీకాంత్ నాగపూర్ కిరణ్ గొర్రె మధు సామి తదితరులు పాల్గొన్నారు

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం

**అక్షయ విజేత గద్వాల్ టౌన్** సీఎం డౌన్ డౌన్ నినాదాలతో హొరెత్తిన గద్వాల్. నిండు అసెంబ్లీ సభలో మహిళల పట్ల సిఎం,డిప్యూటీ సిఎం,వ్యాఖ్యలు మహిళలకు అత్యంత అవమానకరం. మాజీ జడ్పీటీసీ,జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు శ్యామల,హనుమంతు నాయుడు తెలంగాణా రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉపుమేరకు గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌక్ నందు మాజీ జడ్పీటిసి,జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో మహిళా శాసనసభ్యురాలు మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రా రెడ్డి ని,సునీత లక్ష్మారెడ్డి ని ఉద్దేశించి నిన్న బుధవారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఆగౌరవంగా అనుచిత వ్యాఖ్యలు చేసినందున అట్టి వ్యాఖ్యలకు నిరసనగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించి,ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు..ఈ సందర్భంగా బాసు శ్యామల,హనుమంతు నాయుడు మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వెంటనే బిఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలతో పాటు తెలంగాణలో ఉన్న మహిళ లోకానికి అంతా



కూడా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ వారు చేశారు..ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు,అంగడి బసవరాజు,మోనేష్,తిరుమలేష్ నాయుడు,రాజు నాయుడు,బాసు గోపాల్,టవర్ ముక్బాల్, తప్పెట్ల మోరుసు తిమ్మప్ప,గట్టు మాజీ ఎంపిటిసి రాము, బోజ్జయ్య,ముని, హుస్సేన్,గట్టు వెంకటేష్,కంగారు తిమ్మప్ప, ప్రహ్లాద్,అన్వార్, గోపి,లోకేష్,వీరేష్,బలిగెర ఏసన్న,దోర్నాల వీరేష్,పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళ నాయకులు పాల్గొన్నారు...

# 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట విజయం

**అక్షర విజేత గద్వాల్ టౌన్** ఏబిసిడి వర్గీకరణకు దేశ అత్యున్నత న్యాయస్థానం ఆమోదం తెలిపిన శుభదినం. ఉప కులాల వర్గీకరణ రాష్ట్రాల చేతికి. గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ నాయకత్వంలో జరిగిన పోరాటం దేశ అత్యున్నత న్యాయస్థానానికి చేరిన విషయం అందరికీ తెలిసిందే. సుప్రీంకోర్టు తీర్పుని వెలువరించింది. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలకు. దాఖలు పరుస్తూ తీర్పునిచ్చింది. ఈ విజయాన్ని గద్వాల పట్టణంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు వివిధ సంఘాల వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ అర్ అంబేద్కర్ కి. పూల పూలమాలవేసి ఈ విజయాన్ని అమరులకు అంకితం ఇచ్చారు. మాన్యశ్రీ. మందకృష్ణ మాదిగ



చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు వివిధ పార్టీల నాయకులతో పాటు. .బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు. మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటం విజయవంతమైనందుకు. ఈ పోరాటంలో గతం లో పాల్గొన్నందుకు.సంతోషపడుతున్నానని. ఆయన అన్నారు. 10 సంవత్సరాల పాటు ఎమ్మార్పీఎస్ వెంట మందకృష్ణ వెంట నడిసిన ఆ జ్ఞాపకాలను ఆయన గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆయనతోపాటు బిఆర్ఎస్ నాయకులు అతికుర్ రెహమాన్ సాబ్. టవర్ మక్బూల్. తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. పాల్గొన్నారు

# తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయండి

**– జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**

**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో**:తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. స్థానిక సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో ప్రసవించే తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత వివరించి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలిపారు. అదేవిధంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆరోగ్య శాఖ సమన్వయంతో తల్లిపాల సంస్కృతి వలన తల్లులకు పిల్లలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కలిగించాలని బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ప్రారంభించడం మొదటి ఆరు నెలలు వయసు వరకు తల్లిపాలు మాత్రమే ఇప్పించడం ఆరు నెలల మీదట అనుబంధ కుటుంబ ఆహారం అదనంగా ప్రారంభించడం తల్లిపాలు రెండు సంవత్సరాల వయసు వరకు లేదా వీలైనంత ఎక్కువ కాలం ఇప్పించడం సరైన పోషణ విధానంపై వారికి వివరించాలని పేర్కొన్నారు. ఆగస్టు మొదటి వారంలో నిర్వహించే ఈ అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించి మెరుగైన ఫలితాలు రాబట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని వేల్పుల విజేత, పోషణ అభియాన్ జిల్లా సమన్వయకర్త పొనుగోటి సంపత్, జిల్లా ప్రాజెక్ట్ అసోసియేట్ బి.రాము, ప్రాజెక్ట్ స్థాయి కోఆర్డినేటర్లు రామకృష్ణ, శ్రీకాంత్, సోనీ తదితరులు పాల్గొన్నారు.



# కాట్నపల్లి అంగన్వాడీలో తల్లిపాల వారోత్సవాలు

**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి మండలంలోని కాట్నపల్లి గ్రామంలో ఆగస్టు 1నుండి 7వరకు జరిగే తల్లిపాలా వారోత్సవాలలో భాగంగా ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో గురువారం కట్నాపల్లి అంగన్వాడీ కేంద్రం లో తల్లులకు అవార్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమాదేవి పల్లె దావఖానా డాక్టర్ సునీత కార్యదర్శి స్వరూప అంగన్వాడీ టీచర్ పుష్ప ఆయా లు ఆశ లు తల్లులు హాజరయ్యారు ఈ కార్యక్రమం లో ముర్రుపాలా ప్రాముఖ్యత తెలిపారు తల్లి పాలు కేవలం 6నెలల వరకు 6నెలల నిండిన తరువాత అనుబంధ ఆహారం మొదలు పెట్టి 2సంవత్సరాల వరకు తల్లి పాలు ఇస్తూ అనుబంధ ఆహారం కూడా ఇస్తూ కొనసాగించాలి అని తెలిపారు పోషకాహార ప్రాముఖ్యత వ్యక్తి గత పరిసరాల పరిశుభ్రత నార్మల్ ప్రసవల పై అవగాహనా కల్పించారు



## సొంత ఖర్చులతో మరమ్మత్తుల పనులు చేపిస్తున్న కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం

**అక్షర విజేత నర్సంపేట**వర్షాకాలం కారణంగా 1వ వార్డులోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నుండి కొల్లాపురం రాజేష్ ఇంటి వరకు ఉన్న మట్టి రోడ్డు బురదమయం కావడంతో1వ వార్డ్ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం సొంత ఖర్చులతో రోడ్లు



మరమ్మత్తులు చేయించి %ఉ% వాహన రాకపోకలకై ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు చేపడుతున్నారుమున్సిపల్ అధికారులు స్పందించి శాశ్వతంగారోడ్లు డ్రైనేజీ కాలువలు నూతనంగా నిర్మించాలని కోరారుఇట్టి కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కొల్లాపురం రాజేష్ పాల్గొన్నారు,

## మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు కు సన్మానం



**అక్షరవిజేత,చొప్పదండి:**చొప్పదండి మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నూతనంగా ఎన్నిక కాబడిన చుప్ప శ్రీనివాస్ కొత్తపెల్లి నవీన్ లకు కాట్నపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి గా చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా తను మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ను గుర్తించి చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే సత్యం అన్న వీరిని డైరెక్టర్లు గా నియమించి మన నాల్గు గ్రామాల రైతులకు అను నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేయాలని సూచించారని చెప్పారుఇట్టీ కార్యక్రమంలో నాల్గు గ్రామాల రైతులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని ఎన్నికైన డైరెక్టర్లకు సన్మానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## నూతన ఏఎంసి డైరెక్టర్‌కి కుర్మ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**అక్షర విజేత,చొప్పదండి:**చొప్పదండి జువ్వాడి చొక్కా రావు వ్యవసాయం మార్కెట్ డైరెక్టర్ గా ఎన్నికైన కురుమ కులస్తుడు గోస్కుల కొమురెల్లి కి గురువారం రోజు కురుమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించి రానున్న కాలంలో మీరు ఉన్నత స్థానంలో ఉండాలని కోరుతూ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ యువజన సంఘం అధ్యక్షులు జిట్ట కుమార్, కురుమ సంఘం ఉపాధ్యక్షులు గుంటి రాజయ్య బైర తిరుపతి, బండారి బీరయ్య, బైర కనకయ్య, గుంటి సంపత్, అమరగొండ శ్రీనివాస్, నిట్టు శ్రీనివాస్, బండారి రాయుడు, బైర కుమార్, బైర ఓదెలు, కచ్చు శ్రీనివాస్, కురుమ కులస్తులు యువజన సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



అక్షర విజేత

# కుంగిన బ్రిడ్జిని పరిశీలించిన ఆదివాసీ నాయకులు తంబళ్ల రవి

**కాంట్రాక్టర్ జాప్యం,కుంగిన ఐరన్ బ్రిడ్జ్**

**అక్షర విజేత ములకలపల్లి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ములకలపల్లి మండలం రింగిరెడ్డిపల్లి గ్రామం దగ్గర నిర్మించినటువంటి తాత్కాలిక బ్రిడ్జి కుంగిపోవడం జరిగినది,స్థానిక రైతులతో కలిసి బ్రిడ్జ్ ని పరిశీలించిన ఆదివాసీ నాయకులు తంబళ్ల రవి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాంట్రాక్టర్ లోపం వల్లనే బ్రిడ్జి కుంగిపోవడం జరిగినది,సుమారు 100 అడుగుల పైనే పొడవున్నటువంటి వాగుపై సింగిల్ పిల్లర్ తో ఐరన్ వంతెన నిర్మించడం అవగాహన లోపమే అని,మళ్లీ వర్షం పడితే కొట్టక పోయేలాగా ఉన్నది, పలు గ్రామాల రాకపోకలకు నిత్యవసర వస్తువులకు,వైద్య సదుపాయాలకు వెళ్లాలంటే ఇది ఒకటే మార్గం అని, రైతులు పంట పొలాలకు వెళ్లాలన్న చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది,పంట వేసిన రైతులు పొలాలకు మందు కట్టలను ట్రాక్టర్లతో తీసుకెళ్లాలన్నా. వాగు దాటే పరిస్థితి లేదు,అధికారులు స్పందించి రైతులకు,ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ నిరసన

**మల్కాజ్గిరి**బుధవారం శాసనసభ లో బి.ఆర్.ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కించపరిచేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడాడంటూ ముఖ్యమంత్రి వ్యాఖ్యలకు ఖండిస్తూ ఈరోజు మల్కాజిగిరి లో బి.ఆర్.ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. మల్కాజిగిరి చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలను దహనం చేశారు.

# పారిశుద్ధ్య పనులు చేయించండి

**- ఎంపీడీఓ, ఎంపీఓలకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల విజ్ఞప్తి**



**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**లక్ష్మీదేవిపల్లి మండలంలోని 31 గ్రామ పంచాయతీల్లో పేరుకుపోయిన చెత్త చెదారం తొలగించి పారిశుద్ధ్య పనులు వెంటనే చర్యలు చేపట్టాలని లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండల అధికారులకు గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణలో నూతన కాంగ్రెస్ ఏర్పడి నేటికీ ఎనిమిది నెలలు గడిచినప్పటికీ గ్రామాల్లో నాటి నుండి నేటి వరకు పారిశు ద్య పనులు మందగించాయని గ్రామాభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండి వీధులు వాడలు మొత్తం మురికి కూపాలను తలపిస్తున్నాయన్నారు. కనీసం మురికిగుంటల వద్ద బ్లీచింగ్ చల్లే నాథుడు కూడా కరువయ్యారని వర్షాకాలం సీజన్ కావడంతో ముఖ్యంగా గ్రామాలలో దోమలు ఈగలతో ప్రజలు విషజ్వరాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. మంచినీటి బావుల్లో బ్లీచింగ్ వేసే పరిస్థితి కూడా లేకపోవడంతో ప్రజలు కలుషితమైన నీటిని తాగవలసి వస్తుంది గ్రామాల్లోని వీధి దీపాలు వెలిగే పరిస్థితి లేదని ఇదేంటి అని పంచాయతీ వర్కర్లు అడిగితే మాకు ఇప్పటి వరకు సరైన జీతం రాలేదని చెప్పడం జరుగుతుందని ఇది బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. ఇకనైనా అధికారులు నిద్రమత్తు వీడి గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం తదితర సమస్యలను పరిష్కరించి పంచాయతీలకు రావాల్సిన నిధులను తక్షణమే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, ఉర్దూఘర్ మాజీ చైర్మన్ అన్వర్ పాష, లక్ష్మీదేవిపల్లి మండల కో ఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, ఎంపీటీసీ కొల్లు పద్మ, టీ టైపు మునీర్, మండల ఆర్గనైజర్ లావుడియా పూర్ణ, మండల మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నక్క మధు, మాజీ సర్పంచ్ కోరెం చంద్రశేఖర్, తాడూరి రజాక్, మాజీ వార్డు సభ్యులు బానోత్ శ్రీకాంత్ నాయక్, పొదిలి వెంకటాచలం, ఎర్రబడి శ్రీను, చిర్రా వెంకన్న, మైనార్టీ నాయకులు రసూల్, కొల్లు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందుర్తి లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

**అక్షర విజేత: చిగురుమామిడి** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు గురువారం రోజున వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు ముదిరాజ్ కులస్తులు ఆరోగ్యంగా ఉండి పాడి పంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మహిళలు పోచమ్మ తల్లికి మొక్కులు బోనాలు నైవేద్యం సమర్పించుకున్నారు. డప్పు చప్పుళ్ళ మధ్య బైండ్ల వారి ఆటపాటలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు ప్రతి గడప నుండి బోనాలు తీసుకొని శివసత్తుల పూనకాలు, మొక్కులు బోనాలు నైవేద్యం తో అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవేని కనకయ్య,తోట సతీష్,గౌరవేని తిరుపతి,గౌరవేని ఐలయ్య,గౌరవేని లిగమూర్తి,గౌరవేని రమూర్తి,గౌరవేని రాములు,గౌరవేని కొమురయ్య,గౌరవేని అనిల్, సూతరి శ్రీను,సూతరి కనకయ్య, తోట సంతూ,గౌరవేని శ్రీనివాస్,గౌరవేని అశోక్,గౌరవేని సది,గౌరవేని వెంకటి,గౌరవేని రమేష్,గౌరవేని శ్రీకాంత్,సూతరి శేఖర్,గౌరవేని విష్ణు,గౌరవేని రంజిత్,గౌరవేని శశి,మహిళలు పెద్దలు ముదిరాజ్ కులస్తులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మాసుపత్రి పై దయ చూపండి.....!

**ప్రభుత్వ వైద్యంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి...**

**భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో వైద్యులు**

**వైద్య సిబ్బందిని నియమించాలి**

**సిపిఐ ఎం ఆధ్వర్యంలో నిరసన దీక్ష....!**

**అక్షర విజేత భద్రాచలం** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నాలుగు రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం పట్టణంలో అతిపెద్ద చరిత్ర కలిగి ఉన్న 200 పడకల ఆసుపత్రి పై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వీడాలని.. హాస్పిటల్ లో పోస్టులన్నీ భర్తీ చేయాలని సిపిఎం పార్టీ భద్రాచల%శీ% పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఒక్క రోజు నిరసన నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలను భద్రాచల%శీ% ప్రముఖులు భద్రాద్రి కళాభారతి అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్ నిరసన దీక్ష శిబిరాన్ని మాట్లాడుతూ. ఈ హాస్పిటల్ కు చుట్టుపక్క ప్రాంతాల గిరిజన ప్రాంతాల ప్రజలుఅలాగే అనేకమంది పేదవారికి నిరంతరం అందుబాటులో ఉండి ఏజెన్సీ ప్రజల ప్రాణాలు రక్షిస్తుందని అన్నారు. అటువంటి ఏజెన్సీ సంజీవని గా పిలవబడే ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు వైద్య సిబ్బంది లేకపోవడం వల్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఏరియాస్పత్రి సమస్యపై సిపిఎం పార్టీ చేపట్టిన నిరాహార దీక్ష సబబేనని వెంటనే ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు డాక్టర్స్ ని ఇతర సిబ్బందిని నియమించాలని ఆయన కోరారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గతంలో కలెక్టర్ ని ఐటీడీఏ పీవో ని స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ని కలిసి వినతి పత్రాలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇక్కడున్న పరిస్థితులకు ప్రత్యక్ష సాక్షి స్థానిక ఎమ్మెల్యే తెల్ల%శీ% వెంకటరావు ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడం వల్ల ఆయనే స్వయంగా వచ్చి డెలివరీలు చేసి అసెంబ్లీకి వెళ్ళటం జరిగిందంటేనే ఇక్కడున్న పరిస్థితికి అద్దం పడుతుందని నర్సారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ఈ ప్రాంత శాసన సభ్యులుగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమస్యలపై చర్చించి భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు వైద్య




సిబ్బందిని నియమించేలాగా చర్చించే బాధ్యత శాసనసభ్యులు వెంకటరావు పై ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికే భద్రాచలం పట్ల గత ప్రభుత్వాలు నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించడం వల్లనే చిన్న గోదావరి వచ్చిన అనేక ప్రాంతాలు గోదావరి ముంపుకు గురవుతున్నాయని స్లూయిసులు దగ్గర లీకేజీలు పూడ్చడంలో గాని మోటర్లు పెట్టడంలో గాని ఇరిగేషన్ సిబ్బంది సరైన చర్యలు తీసుకోకపోవడం వలన 50 అడుగుల కే కొత్త కాలనీఏ ఏం సి కాలనీలో వరద నీరు ప్రవహిస్తుందని విమర్శించారు. వరద పర్యటనకు వచ్చినటువంటి రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ఒక చుక్క కూడా భద్రాచల%శీ% లో నీట మునగనివ్వనని చెప్పినందున ఆ దిశగా చర్యలు చేపట్టాలని నర్సారెడ్డి డిమాండ్ చేశారు. ఇ ప్పటికైనా భద్రాచలం పట్ల వివక్షను విడనాడి ఏరియా ఆసుపత్రిలో వైద్యులను నర్సులను ఇతర సిబ్బందిని వెంటనే నియమించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే ఇక్కడ పనిచేస్తున్న సానిటేషన్ కాంట్రాక్ట్ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని ఆ వేతనాలను కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. ఆసుపత్రి సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజలను ప్రజాసంఘాలను స్వచ్ఛంద సంఘాలను అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. సిపిఎం చేస్తున్న నిరాహార దీక్ష శిబిరానికి లైన్స్ క్లబ్ అధ్యక్షులు %ఎష్ట్ర% రామలింగేశ్వర రావు సీనియర్ లైన్ మెంబర్ యోగి సూర్యనారాయణ ర ఫాస్ట్ ప్రెసిడెంట్ పల్లింటి దేశప్ప ఫాస్ట్ సెక్రెటరీ డి రాజు తదితరులు సంఘీభావం తెలుపగా సాయంత్రం దీక్షను ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి రోటరీ క్లబ్ కార్యదర్శి విద్యాసాగర్ ట్రెజర్ శ్రీనివాస్ నిమ్మరసం ఇచ్చి విరివింపజేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు అధ్యక్షత వహించారు కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట్ రామారావు ,పి సంతోష్,%అ% లీలావతి , పట్టణ కమిటీ సభ్య,డి లక్ష్మి, నాగరాజు, కుంజ శ్రీను ,లక్ష్మణ్ ,ఫిరోజ్, కోరాడ శ్రీను, రత్నం భూపేందర్, రవి,డి రాఘవయ్య, కనక శ్రీ , కుంజా విజయ ,వెంకన్న, ఆది, పోసి ,సక్కుబాయి, సుశీల, లక్ష్మణ్, సరోజినీ,కాకారమణా, ఎస్కే చోటేమా, అలీమా, గణపతమ్మ, తదితరులు పాల్గొన్నారు,




# శిథిలావస్థలో నూతన ఐటిఐ భవనాలు




**కోట్ల ఆస్తులకు కరువైన రక్షణ**

**ఫర్నిచర్ పరికరాలకు తుప్పు**

**అసాంఘిక కార్యకలాపాలకు అడ్డ శిక్షణ కేంద్రాలు**

**అరకొరగా పనులు..కొరవడిన పర్యవేక్షణ**

**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో ఉండే యువతకు ఎలక్ట్రికల్ విభాగంలో శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన భవనాలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనాలు ప్రారంభం కాకుండానే శిథిలావస్థకు చేరుకోవడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ భవనాలను తక్షణమే వినియోగంలోకి తెచ్చే విధంగా ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల పరిధిలోని చుంచుపల్లి తండాలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు ఐదు కోట్ల రూపాయలతో నూతన ప్రభుత్వ ఐటిఐ బిల్డింగ్ లతోపాటు హాస్టల్ వసతి భవనం నిర్మాణం జరిగింది. అయితే అన్ని హంగులతో శిక్షణ కేంద్రాల నిర్మాణం పూర్తి చేసుకున్నప్పటికీ ప్రారంభానికి నోచుకోకుండానే ఆ కేంద్రాల భవనాలు శిథిలావస్థకు చేరుకుంటున్న దారుణ పరిస్థితి నెలకొంది. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో నివాసముండే యువతకు ఎలక్ట్రికల్ ఫిట్టర్ ఇతర ట్రేడులలో శిక్షణ ఇచ్చేందుకుగాను ఏర్పాటు చేసిన కేంద్రాలు నెలల తరబడి నిరుపయోగంగా ఉండడం పట్ల పలు విద్యార్థి సంఘాల నాయకులు మండిపడుతున్నారు.

**అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా...**

చుంచుపల్లి తండాలో కొత్తగా నిర్మాణం జరిగిన ప్రభుత్వ ఐటిఐ భవనాలు ప్రారంభానికి నోచుకోని కారణంగా అవి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారినట్లు ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఈ కేంద్రాలు మందుబాబులకు సైతం నిలయాలుగా మారినట్లు ఆరోపణలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పరిసర ప్రాంతాలు ఎక్కడ చూసినా బీరు సీసాలతో పాటుగా వివిధ బ్రాండ్లకు చెందిన మద్యం సీసాలు దర్శనమివ్వడం బాధాకరం.

**ఫర్నిచర్ పరికరాలకు తుప్పు...**

నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో నివాసముండే యువతకు శిక్షణ ఇచ్చేందుకు చుంచుపల్లి తండాలో ఏర్పాటు చేసిన ఐటిఐ భవనాలు గత కొన్ని నెలలుగా ఉపయోగంలోకి లేని కారణంగా భవనాలకు అమర్చిన వివిధ రకాల ఫర్నిచర్ పరికరాలకు తుప్పుతోపాటు చెదలు పడుతున్న దుస్థితి నెలకొంది. అంతేకాకుండా భవనాలకు అమర్చిన షట్టర్లు తీసి ఉంచడం వల్ల అందులో ఆసాంఘిక కార్యకలాపాలు నడుస్తున్నట్లుగా పలువురు ఆరోపించడం గమనార్హం.

**చుట్టూ పిచ్చి మొక్కలు...**

నూతన ఐటిఐ భవనాలు వినియోగంలోకి రాని కారణంగా ఆ భవనాల చుట్టూ పెద్దపెద్ద పిచ్చి ముక్కలు వెలసి కనబడుతున్నాయి. ఐటిఐ భవనాల చుట్టూ పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించి యువతకు శిక్షణ ఇచ్చేందుకు కేంద్రాలను ప్రారంభించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

**పర్యవేక్షణ ఉందా లేదా...?**

కోట్ల రూపాయలతో నిర్మించిన ప్రభుత్వ ఐటిఐ భవనాల పై సంబంధిత అధికారుల పర్యవేక్షణ ఉందా లేదా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పర్యవేక్షణ ఉంటే ఆ ప్రాంతంలో ఎందుకు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతాయంటూ పలువురు ప్రశ్నిస్తున్న పరిస్థితి ఉంది. మద్యం ప్రియులకు సైతం షెల్టర్ గా ఐటిఐ నూతన భవనాలు మారడం విచారకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మిగతా పనులకు ప్రతిపాదనలు పంపించాం..**

చుంచుపల్లి తండాలో నూతనంగా జరిగిన ప్రభుత్వ ఐటిఐ భవనాలకు సంబంధించిన కొన్ని పనులు పూర్తి కావాల్సి ఉందని పంచాయతీ రాజ్ అధికారి తెలిపారు. ఐటిఐ సముదాయాలకు ప్రహరీ గోడ విద్యుత్ సౌకర్యం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి స్థానిక ఎమ్మెల్యేకి అందించడం జరిగిందన్నారు. నిధులు విడుదలైన వెంటనే మిగతా పనులను పూర్తి చేసి సంబంధిత డిపార్ట్మెంట్ కు అప్పగించడం జరుగుతుందని పేర్కొన్నారు.




## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించినబిజెపి వరంగల్ జిల్లా నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి

**అక్షర విజేత నర్సంపేట** పద్మశాలి సంఘం అధ్యక్షులు వ్యాపారవేత బాల్నే సర్వేశం సతీమణి బాల్నే చంద్రకళ మరణించగా వారి మృతదేహానికి నివాళులర్పించి, పూలమాలను వేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా నాయకులు డాక్టర్ఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలోనర్సంపేట పట్టణ బీజేపీ అధ్యక్షులు%ఎ%4వ వార్డు కౌన్సిలర్ శీలం రాంబాబు గౌడ్ 2వ వార్డు కౌన్సిలర్ జుర్రు రాజు,17 వ వార్డు కౌన్సిలర్ బోడ గోల్యా నాయక్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, సీనియర్ నాయకులు పొదిల్ల రామచందర్, సోషల్ మీడియా నర్సంపేట ఇన్చార్జ్ సామల ప్రవీణ్ కుమార్, బూత్ అధ్యక్షులు బూరుగు సాయి గౌడ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు,



## నెక్కొండ రైల్వే స్టేషన్లో సమస్యలు పరిష్కరించండి



కేంద్ర రైల్వే శాఖమంత్రిని కలిసి నఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యే దొంతి

**అక్షర విజేత నెక్కొండ** కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ రైల్వే స్టేషన్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరామని తెలిపారుఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి , ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ నెక్కొండ రైల్వే స్టేషన్ లో ఇంటర్సిటీ ఎక్స్ ప్రెస్ రైలును తిరిగి పునరుద్ధరించాలని కోరడం జరిగిందని అదే విధంగా మరికొన్ని ఎక్స్ ప్రెస్ రైలులను నెక్కొండలో హాల్టింగ్ చేయాలనీ విజ్ఞప్తి చేస్తూ నెక్కొండ రైల్వే అభివృద్ధికి కృషి చేయాలని వినతి పత్రం అందించామని కేంద్ర రైల్వే మంత్రి స్పందిస్తూ నెక్కొండ రైల్వే స్టేషన్ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి , జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు , పర్వతగిరి మాజీ జెడ్పిటిసి సింగులాల్ , తదితరులు

## తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం

**బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు వెంకటనారాయణ గౌడ్**



**అక్షర విజేత నర్సంపేట**ఆడబిడ్డలపై రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనంపార్టీ సీనియర్ మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిల పైన ముఖ్యమంత్రి చేసిన నీచమైన వ్యాఖ్యలకు నిరసనగా నర్సంపేట పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం,స్థానం ఉందన్న కనీస సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతావంటూ, ఆడబిడ్డలను నమ్ముకుంటే ముంచుతారంటూ... జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా తన స్థాయి మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉంది అని అన్నారు. తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం చేశారుఈ కార్యక్రమంలో మున్సిపల్ మహిళ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం, బాణాల ఇందిరా రాంబాబు,పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, యువరాజ్ ,కార్మిక విభాగం పట్టణ అధ్యక్షులు లక్ష్మీనారాయణ,టిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల శ్రీనివాస్,పెండ్యాల యాదగిరి, పైసా ప్రవీణ్, ఎండి బోలె పాషా,దేవోజు హేమంత్ ఇతరులు పాల్గొన్నారు,

## కాంగ్రెస్ లోనే ఎమ్మెల్యే బండ్ల

**హైదరాబాద్**గద్వాల్ ఎమ్మెల్యే . బండ్ల. కృష్ణ మోహన్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డితో కలిసి ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.పాత పరిచయాల నేపథ్యంలో అసెంబ్లీ లాబీలో బిఆర్ఎస్ నాయకులను కృష్ణమోహన్ రెడ్డి కలిశారు తప్ప బిఆర్ఎస్ పార్టీలో చేరలేదని పేర్కొన్నారు,

## సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతిస్తున్నాం



బీజేపీ నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి

అక్షర విజేత నర్సంపేట అణగారిన వర్గాల దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగింది. అలుపెరుగని పోరాటం చేసిన మంద కృష్ణ మాదిగ పాటు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలిపారు నర్సంపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలో వేశారువర్గీకరణకు ప్రధాని నరేంద్ర మోడీ పూర్తి మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు మాయమాటలు చెప్పాయే తప్ప వర్గీకరణ చేయలేదుబిజెపితోనే సామాజిక న్యాయం సాధ్యంరామ మందిరం, కాశ్మీర్ సమస్య 370 ఆర్టికల్ రద్దు అన్నిటిని సామరస్యంగా పరిష్కారం చేసిన ఘనత బిజెపి ప్రభుత్వానిది. ఎస్సీ వర్గీకరణ కూడా సామరస్యంగా అమలవుతుంది అని అన్నారు

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుకు కృతజ్ఞతలు తెలిపిన...

అక్షర విజేత గద్వాల్ టౌన్ జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జ్ సరితమ్మ...తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రయత్నం ఫలించిందని వర్గీకరణపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పుకు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు... ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఏబీసీడీ వర్గీకరణ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం తరపున సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకుంటారని మాదిగ, మాల ఉప కులాలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని దిమ్మ వ్యక్తం చేశారు



## నిమ్స్ లో దారుణం

### బతికుండగానే డెత్ సర్టిఫికెట్

హైదరాబాద్ఓ వ్యక్తి చనిపోయాడని నిమ్స్ వైద్యులు డెత్ సర్టిఫికేట్ ఇచ్చారు. కానీ సొంత ఊరికి తీసుకెళ్తుండగా లేచి కూర్చున్నాడు. శ్రీను (50) గుండెకు సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స కోసం నిమ్స్ లో చేరారు. శస్త్ర చికిత్స చేస్తుండగా మరణించారని వైద్యులు ప్రకటించి డెత్ సర్టిఫికెట్ కూడా ఇచ్చారు. అంబులెన్స్ లో స్వగ్రామం తీసుకు వెళ్తుండగా లేచి కూర్చున్నాడు. దీంతో వైద్యులపై అతని కుటుంబ సభ్యులు మండి పడుతున్నారు.

# బిఆర్ఎస్, బీఎస్పీ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరికలు

పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధితొర్రూరు పట్టణానికి చెందిన పలు పార్టీల నాయకులు మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాలకుర్తిలో నిర్వహించిన ఆత్మీయ ఆహ్వానం కార్యక్రమంలో తొర్రూరు పట్టణానికి చెందిన బిఎస్పి పార్టీ వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పంజా కల్పన, తొర్రూరు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ జలీల్,బిఆర్ఎస్ 8వ వార్డు అధ్యక్షుడు,మాజీ వార్డు సభ్యుడు కిన్నెర పాండు,ఏఎంసీ మాజీ డైరెక్టర్ అల్లం అర్జున్ రాజ్, బిఆర్ఎస్ నాయకులు కొండపల్లి వెంకటాచలం లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుచుకునేలా కాంగ్రెస్ నాయకులు అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా



నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి,తొర్రూరు పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి పెదగాని సోమయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ భూసాని రాము,నాయకులు నరేందర్ రెడ్డి, కందాడి అచ్చిరెడ్డి, తూనం శ్రావణ్ కుమార్,వెంకన్న యాదవ్, బిక్షం గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష,తొర్రూరు మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కళ్ళల్లో ఆనందం మంత్రుల ప్లెక్సీ లకు పాలాభిషేకం

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ

అక్షర విజేత అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అశ్వారావుపేట మండలం. మామిళ్ళ వారి గూడెం. వై జంక్షన్ డాక్టర్. వైస్సార్ రాజశేఖర్ రెడ్డి. విగ్రహం వద్ద. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి. ఉప.ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి. వ్యవసాయశాఖ. మంత్రి తుమ్మల.నాగేశ్వరరావు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే. ఆదినారాయణ. చిత్రపటాలకు మామిళ్ల వారి గూడెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శింగల దేవి కనకం. అధర్యంలో పాలాభిషేకం చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం 2018 నుండి 2023 వరకు తెలంగాణ రాష్ట్రంలో వివిధ బ్యాంకుల్లో ఉన్నటువంటి రైతు రుణాలు.అందరికీ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రైతు రుణమాఫీ పథకాన్ని అతి తక్కువ సమయంలో.రుణమాఫీ అమలు చేసినందుకు. మామిళ్ళ వారి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో రైతులు హర్షం వ్యక్తం చేశారు. మిగిలిన. రెండు లక్షల రుణమాఫీ పథకం కూడా అతి



త్వరలో అమలయ్యేలాగా చేస్తారని భావిస్తున్నాం. ఈ కార్యక్రమంలో తుట్టి మహేష్. ఇష్టిని.కనకం షేక్.షకీల్. తునికి పాటి గీతాచారి.వీర్నాల ఉమా. వగ్గేల. లక్ష్మణరావు.సావలం. హరీష్. వగ్గెల. రత్నాకర్ రావు.కట్టం లక్ష్మణరావు తోట .మంగయ్య. సిద్దుల. నాగేశ్వరావు. ఎర్ర గొల్ల. సుమన్. ఆళ్ల. నరసింహారావు మరియు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు. రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# ఆడబిడ్డలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసన

పారిశ్యుద్ధ పనులు చేపట్టాలని ఎంపీడీఓ కి మెమొరాండం

అక్షర విజేత దమ్మపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ మహిళా ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి,సునీత లక్ష్మారెడ్డి. పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన నీచమైన వ్యాఖలకు దమ్మపేట మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మందలపల్లి రింగు సెంటర్ వద్ద హైవే రోడ్ బ్లాక్ చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళా శాసనసభ్యులను. అగౌరపరిచేలా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అసెంబ్లీ సాక్షిగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మరియు అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు. ఆదేశాలతో మండలంలోని అన్ని గ్రామాల్లో పట్టణాల్లో పారిశ్యుద్ధ పనులు చేపట్టాలని అలాగే పంచాయతీలకు రావాలిసిన నిధులను వెంటనే విడుదల చేయాలని,అలాగే పంచాయతీ కార్మికులకు పెండింగులో వున్న జితాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ. మెమొరాండం ని ఎంపీడీవోకి అందజేసారు,ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు,మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్,వైస్ ఎంపీపీ ధారా మల్లిఖార్జునరావు,నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం ,మండల నాయకులు అంకత ఉమ మహేశ్వరావు,రావుల శ్రీనివాసరావు,చీకటి రామయ్య,కుకలకుంట రవి,మాజీ సర్పంచ్ లు ఊయ్యాల వెంకటేశ్వరావు,తోట రాజు,పాశం ప్రసాద్,మండల ఉపాధ్యక్షుడు గాజుబోయేన యేసు బాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు రావూరి వీరయ్య,కో ఆప్షన్ ఎంపీటీసీ బూడె,మండల మైనారిటీ సెల్ నాయకులు అబ్దుల్ జిన్నా ,మండల యువ నాయకులు పాకనాటి శ్రీను,నాగేంద్ర,ప్రసాద్,బండారుపల్లి ప్రసాద్,కౌలూరి నాగయ్య,వాడపల్లి నాని,దనరాజు, వెంకటరామయ్య,గోవిందరావు,మడిపల్లి పొలారావు,మహేష్,పుల్లారావు,నరేంద్ర,నాగరాజు,బుక్యా రాజు పాల్గొన్నారు.



# టి ఏ డి యురాష్ట్ర అడ్వయిజరి బోర్డ్ మెంబర్ రాజుకుమార్

అక్షర విజేత దుగ్గొండిఆగస్టు ఒకటి ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవమును పురస్కరించుకొని టి ఏ డి యు రాష్ట్ర అడ్వయిజరి బోర్డ్ మెంబర్ శానబోయిన రాజుకుమార్ మండల గౌరవ సలహాదారుడు మోడెం విద్యాసాగర్ లు కలిసి గిర్నీబావి లో దుగ్గొండి మండల టి ఏ డి యు కమిటీ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకం ఏదైతే ఉందో దాన్ని స్వాగతిస్తూ ఆటో కార్మికుల కు తగిన న్యాయం చెయ్యాలి అని అన్నారు 1000కోట్ల కార్పొరేషన్ ఏర్పాటు దిశగా ఈ ప్రభుత్వం సహకరించాలి అని విజ్ఞప్తి చేసారు. అలాగే డ్రైవర్లకు పోలీస్ అధికారులు ఆర్టిఏ అధికారులు సహకరించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో టి ఎ డి యు మండల అధ్యక్షులు నరసింహ రాములు,దుగ్గొండి అడ్డా అధ్యక్షులు కౌడగాని బాబు రావు పొనకల్-నాచినపెల్లి అధ్యక్షులు బండి శ్రీనివాస్, అధ్యక్షులు



దేవేందర్, అధ్యక్షులు కుమారస్వామి, ఉపాధ్యక్షులు సంజీవ,సురేందర్, సాంబయ్య, శ్రీధర్ సాంబయ్య స్వామి,తదితరులు పాల్గొన్నారు,

అక్షర విజేత

## శస్త్ర చికిత్స బాదితునికి ఎల్ఓసి మంజూరు.

అక్షర విజేత,పెబ్బేరు:పెబ్బేరు మునిసిపాలిటీ కేంద్రానికి చెందిన నాగిరెడ్డి గతకొంత కాలంగా మోకాలి నొప్పుతో



బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, ప్లానింగ్ బోర్డ్ వైస్ ఛైర్మన్ జిల్లేల చిన్నారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నాగిరెడ్డి ని కలిసి గురువారం రోజు రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ఓసిని అందజేయడం జరిగింది.ఇట్టి సహాయం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.వెంకట్రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సేవలో ముందుండే ప్రజా ప్రభుత్వం అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాముల యాదవ్, గుర్రం గడ్డ రాజురెడ్డి,రాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హమాస్ మిలిటరీ చీఫ్ మహ్మద్ దీఫ్ హతం: ఇజ్రాయెల్ సైన్యం

న్యూ డిల్లీ ఆగష్టు 1;ఖాన్ యూనిస్‌లోని దక్షిణ గాజా ప్రాంతంలో గత నెలలో జరిగిన దాడిలో హమాస్ మిలిటరీ చీఫ్ మహ్మద్ దీఫ్ హతమైనట్లు ఇజ్రాయెల్ సైన్యం గురువారం ప్రకటించింది. టెహ్రాన్‌లో మిలిటెంట్ గ్రూపు రాజకీయ నాయకుడు ఇసామిల్ హనియెహ్ హత్యకు గురైన ఒక రోజు తర్వాత ఈ ప్రకటన వెలువడింది.

## సభా సంప్రదాయాలకు తిలోదకాలు ఇచ్చారు

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు..**

హైదరాబాద్సభ కౌరవుల సభలా నడుస్తోంది హరీష్‌రావు మందబలం ఉందని అహంకారంగా వ్యవహరిస్తున్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు, బుద్ధి చెబుతారు హరీష్ ఎస్సీ వర్గీకరణను బీఆర్ఎస్ స్వాగతిస్తోంది. గతంలో వర్గీకరణపై కేసీఆర్ ఏకగ్రీవ తీర్మానం చేశారువర్గీకరణ ప్రాధాన్యతను ప్రధానికి కేసీఆర్ వివరించారు ఎన్నో ఏళ్లుగా మాదిగల పోరాటం జరిగింది. గాంధీభవన్ దగ్గర ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు మాదిగల పోరాటాన్ని కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు, గాంధీభవన్ దగ్గర మాదిగలు పోరాటం చేశారుఅమరులైన మాదిగలను కాంగ్రెస్ విస్మరిస్తే. వారిని ఆదుకున్నది కేసీఆర్ ప్రభుత్వం స్కిల్ వర్సిటీకి కూడా మద్దతిస్తున్నాం హరీష్‌రావు అన్నారు.

## బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్ విపక్షం ఎందుకు ఇలా వ్యవహరిస్తోందో అర్థం కావడంలేదు అక్కలను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తారా ఒక అక్క నన్ను నడి బజారులో వదిలేసింది.. ఎన్నికల కోసం నేను వెళ్తే. ఇంకో అక్క నాపై 2 కేసులు పెట్టిందదని సీఎం రేవంత్ అన్నారు. ఇప్పటికీ నేను కోర్టుల చుట్టూ తిరుగుతున్నా, నేను సొంత అక్కలుగానే భావిస్తున్నా. సీఎం రేవంత్ సీతక్కను కుటుంబసభ్యురాలిగా చూసుకుంటా ఈ తమ్ముడిని నమ్ముకున్న అక్కలు మంత్రులు అయ్యారు దిక్కుమాలిన తమ్ముడిని నమ్ముకున్న మీరు ఏమయ్యారుసొంత చెల్లెలు జైలులో ఉంది ఆ చెల్లెలు గురించి మాత్రం మాట్లాడరు. దళితుడిని సీఎం చేస్తానని మోసం చేశారు డిప్యూటీ సీఎం ఇచ్చి బర్తరఫ్ చేశారు. సీఎం రేవంత్ మండిపడ్డారు.

## శ్రీ కాశినాథ్ మందిరం విశవేశ్వరుడిని దర్శించుకుని సమావేశం లో పాల్గొన రాష్ట యూత్ కాంగ్రెస్

అక్షర విజేత,నారాయణాఖేడ్: నియోజికవర్గం నారాయణాఖేడ్ మున్సిపల్ లో కాశీనాథ్ మందిరం నారాయణాఖేడ్ నందు 300 సం,,రాల చరిత్ర గాల అతిపురాతమైనది మహిమన్వితమైన కాశీనాథ్ లోని శివలింగని దర్శించుకొని...శ్రావణమాసం విశిష్టమైనా మాసం సందర్భంగా కాశీనాథ్ మందిరంలో భక్త మహాదాంపతులచే రుద్రాభిషేకము,రుద్రాహెూమం కార్యక్రమం నిర్వహించుటకు ఆలయ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్ పట్లోలా అనుపమ సంజీవ్ రెడ్డి ఎమ్మెల్యే, నారాయణాఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్ పాల్గొని కాశీ విశ్వేశ్వరుడిని దర్శించుకొని తధానతారం ఆలయ కమిటీ అధ్యక్షులు భౌగి హన్మడ్లు గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం పాల్గొని మహారుద్ర యాగ సమహ్వాన పత్రికను ఆవిష్కరించడం జరిగింది ఆలయ ఈఓ మహారుద్రప్ప ,



ఆలయాకమిటి సభ్యులుసుదర్శన్ షెట్, కోటగిరి ప్రభురాజ్ షెట్, శివాజీ, షిలా మరియు నారాయణాఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ షెట్,ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మాణిక్ ప్రభు, రంమందిరం చైర్మన్ హన్మడ్లు షెట్,కౌన్సిలర్ వివేకానంద మహేందర్ , కాశీనాథ్ పటేల్,సాయి చరణ్,సాయి రాఘవేంద్ర తదితరులు

## గద్వాల ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ లో కొనసాగుతున్నారు

**మంత్రి జూపల్లి కృష్ణారావు**

అక్షర విజేత గద్వాల్ టౌన్గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు పార్టీ మార్పు వ్యవహారం గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి ఇంటి దగ్గర మంత్రి జూపల్లి కృష్ణారావు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి నిర్వహించారు.మంత్రి మాట్లాడుతూ ప్రధాన పత్రికల్లో మీడియాలో సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు అవాస్తవం అసెంబ్లీ లాబీల్లో ఇంతకు ముందు పరిచయం ఉన్న వారితో మాట్లాడడం తప్పేం కాదు అలా మాట్లాడినంత మాత్రాన కాంగ్రెస్ పార్టీ వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు కాదు మంత్రి జూపల్లి అన్నారు.కాంగ్రెస్ పార్టీలోనే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కొనసాగుతారన్నరని పేర్కొన్నారు.
గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరాడు....జూలై 30 కెటిఆర్ ను ఎమ్మెల్యే స్నేహపూర్వక వాతావరణంలోనే కలిసాడు..కాంగ్రెస్ ను వీడి బిఆర్ఎస్ లో చేరారు అంటున్న వార్తల్లో వాస్తవం లేదు...గద్వాల ఎమ్మెల్యే కోరినట్టు కేవలం ఈప్రాంత అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఇచ్చిన మాటకు ప్రభుత్వం కట్టుబడి వుంటుంది మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి అసెంబ్లీకి బయలుదేరిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తుమ్మిల్ల లో తల్లిపాల వారోత్సవాలు

అక్షర విజేత గద్వాల్ టౌన్ టీబీ నోడల్ పర్సన్ జయప్రకాష్ పిల్లలకు బాలామృతం తో పాటుగా పౌష్టిక ఆహారం అందించినపుడే వారు ఆరోగ్యంగా ఉంటారని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ అధికారి జయప్రకాశ్ తెలిపారు. ప్రపంచ తల్లీ పాల వారోత్సవాలు ను పురస్కరించుకొని ఆయన రాజోలి మండల పరిధిలోని తుమ్మిల్ల గ్రామము లో ఉన్న అంగన్ వాడి కేంద్రము లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 1నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లీ పాల వారోత్సవాలు ను జరుగుతాయని ఆయన అన్నారు. పిల్లల ఎదుగుదల, వారి ఆరోగ్య బాగోగులు చూసుకుంటూ వారిని గుర్తించాలని సూచించారు, ఎదుగుదల తక్కువగా ఉన్న పిల్లలకు ప్రత్యేక పౌష్టిక ఆహారం తీసుకోవడం అవసరం ఉందని ఆయన అన్నారు. ఆంగన్ వాడి కేంద్రము ఆవరణం చుట్టూ ఉన్న చెత్త చెదారం ను తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని చెప్పారు, దోమలు రాకుండా ఉండాలంటే కిటికీలకు జాలీ అమర్చుకోవాలని ఆయన అన్నారు, గర్భిణి స్త్రీలకు శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని



ఆయన అన్నారు. పిల్లలకు చదువు తో పాటుగా ఆట పాటలు నేర్పించాలని ఆయన మాట్లాడుతూ తెలిపారు, సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ పర్సన్ జయప్రకాష్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో హెల్త్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, ఆశా కార్యకర్తలు రాజేశ్వరీ,రామాలక్షమి, అంగన్ వాడి టీచర్లు విజయలక్షమీ, ఈశ్వరమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు

## మహిళా ఎమ్మెల్యే పట్ల ముఖ్యమంత్రి వ్యాఖ్యలు అనుచితం

**పెబ్బేరు బారాస నాయకులు**

అక్షర విజేత,పెబ్బేరు:మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని పెబ్బేరు బారాస నాయకులు తీవ్రంగా ఖండించారు.బుధవారం జరిగిన అసెంబ్లీ



సమావేశంలో సబితా ఇంద్రారెడ్డి పై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు మహిళా సమాజాన్ని అగౌరవపరిచేలా ఉన్నాయని పెబ్బేరు మునిసిపాలిటీ పరిధిలోని సీనియర్ నాయకులు తప్పుపడుతున్నారు.దీనికి నిరసనగా పట్టణ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ చౌరస్తాలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేయు క్రమంలో పోలీసులు వారిని అడ్డుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా కూడా ఒక మహిళేనని మీరు అది గ్రహించాలన్నారు. తక్షణం మీ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవలని హెచ్చరించారు. మునిసిపాలిటీ చైర్ పర్సన్ కరుణశ్రీ సాయినాథ్, వైస్ చైర్మన్ కర్రెస్వామి, మాజీ ఎంపీపీ రాజశేఖర్,కౌన్సిలర్లు ఎల్లారెడ్డి,పార్వతి మహేందర్ గౌడ్,పద్మా వేణు,మేకల ఎల్లయ్య సుమతి,బారాస సీనియర్ నాయకుడు విశ్వరూపం,జడ్పిటిసి వెంకటేష్,మాలపల్లె మాజీ ఎంపీటీసీ మొగులయ్య,కంచిరావుపల్లి ఎంపీటీసీ,సంబు రాము,వేణుగోపాల్, తెలంగాణ ఉద్యమకారులు వల్లపు రెడ్డి శ్రీధర్ రెడ్డి, వజ గౌని వెంకటన్న గౌడ్,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethatelugudaily@gmail.com